ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	568.30 (252.3094)	67.551	4618
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.15 (3.73)	2442.69	610.10
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	153.640 (18.8258)	8694	400

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.240

పత్తికి.. ఊపిరి

సాగులో ఉన్న పత్తి



పత్తి చేలు వాడుతున్న దశలో సోమవారం కురిసిన వర్షంతో ఊపిరి పోసింది. జిల్లావ్యాప్తంగా జూన్‌లో వర్షాలు కనుమరుగు కాగా, జూలై మొదటివారంలో కురిసిన మోస్తారు వర్షాలతో విత్తనాలు వేయగా తాజాగా కురుస్తున్న వర్షాలతో పత్తి పంటలకు జీవం పోసినట్లయింది. రైతులు మెట్ట పంటలపై ఆశలు వదులుకున్న సమయంలో కురిసిన వర్షాట కారణంగా కొంతమేరకు పంటలు గట్టెక్కాయని చెప్పవచ్చు. కొన్ని చోట్ల ముసురుతో కూడిన వానలు, మరికొన్ని చోట్ల మోస్తారు, ఇంకా కొన్నిచోట్ల భారీ వర్షాలు పడ్డాయి.

- జిల్లాలోని పలుచోట్ల కురిసిన వానలు
- కొన్ని చోట్ల ముసురు, మరికొన్ని చోట్ల మోస్తరు, ఇంకొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం
- కాస్త ఊరట చెందిన రైతాంగం
- అడవిదేవులపల్లిలో 10.68 సెం.మీ.ల వర్షం

నల్లగొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సోమవారం సాయంత్రం పలు చోట్ల ముసురుతో పాటు మోస్తారు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. అడవిదేవులపల్లిలో సాయంత్రం నుంచి రాత్రి 7గంటల వరకు 10.68 సె.మీ. అత్యధిక వర్షపాతం నమోదైంది. గుర్రంపోడులో 86.0 మి.మీలు, అనుములలో 65.3 మి.మీలు, పెద్దవూరలో 67.5 మి.మీల అధిక వర్షం పడింది. ఇకపోతే నార్కట్‌పల్లిలో 52.3 మి.మీలు, నిడమనూరులో 54.8మి.మీలు, గుడిపల్లిలో 63.5మి.మీలు, కొండమల్లేపల్లిలో 51.8 మి.మీలు, దేవరకొండలో 37.0మి.మీలు, త్రిపురారంలో 26.0మి.మీలు, తిప్పర్తిలో 24.0 మి.మీలు, కట్టంగూరులో 23.3,నకిరేకల్‌లో 22.3 మి.మీలు, పీఏపల్లిలో 34.5 మిమీలు, కనగల్‌లో 21.0 మి.మీలు, శాలిగౌరారంలో 18.5 మి.మీలు, తిరుమలగిరిసాగర్‌లో 15.8 మి.మీల వర్షం కురిసింది. ఇకపోతే జిల్లాలో ఆదివారం నుంచి సోమవారం ఉదయం 8.30 గంటల వరకు 10 మి.మీల వర్షపాతం సగటున నమోదైంది. చిట్యాలలో 62.9.మి.మీలు, గుండ్లపల్లిలో 31.5 మి.మీలు, చందంపేటలో 56.8మి.మీల వర్షం పడింది. వర్షాలు కురుస్తుండటంతో మళ్లీ యూరియా అవసరాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా పత్తి చేలు మొలక దశలో ఉండి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న సమయంలో యూరియా అవసరం పెరగనుంది. ఇకపోతే సమృద్ధిగా వర్షాలు కురిస్తే వరి సేద్యానికి వీలుంటుంది. దుక్కులు దున్ని పెట్టుకున్న రైతులకు బోరు బావుల్లో నీళ్లు లేకపోవడంతో పొలాలు తడవడం లేదు. మెట్ట ప్రాంతాల్లో రైతులకు ఇది సమస్యగా మారింది. ఇకపోతే ఆలస్యంగా పత్తి విత్తనాలు వేయడం, వర్షాలు కూడా ఆలస్యంగా కురవడం వల్ల దిగుబడి ఏ మేరకు వస్తుందనేది మున్ముందు తెలిసే అవకాశాలు ఉన్నాయి.

మూసీకి పెరిగిన వరద ...


అడుగున్నర పెరిగిన ప్రాజెక్టు నీటిమట్టం

కేతేపల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రెండు, మూడు రోజులుగా హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు దిగువన గల మూసీ ప్రాజెక్టును ఆదివారం రాత్రి తాకింది. గత వేసవి నుంచి వానాకాలం ప్రారంభం వరకూ హైదరాబాద్ నగర మురుగు నీటితో పాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాలకు నీరు వచ్చి చేరడంతో మూసీ ప్రాజెక్టు వానాకాల సీజన్‌కు ముందే జలకళను సంతరించుకుంది. గత జూన్ 20 తర్వాత మూసీనది ఎగువ పరివాహక ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఎగువ నుంచి వచ్చే ఇన్‌ఫ్లో తగ్గిపోయింది. అప్పటి వరకూ అడపాదడపా వచ్చే ఇన్‌ఫ్లోతో 641.38 అడుగులకు చేరిన ప్రాజెక్టు నీటిమట్టం అక్కడే నిలిచిపోయింది. మరోవైపు మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వ ఆయకట్టులో ...

- మిగతా 8వ పేజీలో...

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

శాలిగౌరారం, జూలై 21 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని వంగమర్తి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తూ జలకళ సంతరించుకుంది. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు శాలిగౌరారం మండలంలోని నదీ పరివాహక గ్రామాలైన ఉప్పలంచ, మనిమద్దె, గురజాల, తుడిమిడి, చిత్తలూరు, వంగమర్తి, ఇటుకులపహాడ్ వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇక్కడి నుంచి మూసీ ప్రాజెక్టులోకి వరద నీరు వెళ్తుంది.



మరమ్మతులు లేనట్టేనా?

- అధ్వానంగా తయారైన 'ముదిమాణిక్యం' మేజర్
- కూలిన రిటైనింగ్ వాల్
- సకాలంలో ఖరారు కాని టెండర్లు
- నీటి విడుదలతో పనులు కష్టమే



కూలిపోయిన మేజర్ రిటైనింగ్ వాల్

నిడమనూరు, జూలై 21(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ఎడమకాల్వకు అనుబంధంగా ఉన్న జిల్లాలోని ప్రధాన మేజర్లలో ఒకటైన నిడమనూరు మండలం ముకుందాపురం వద్ద ఉన్న ముదిమాణిక్యం మేజర్ కాల్వకు ఈ ఏడాది మరమ్మతులు లేనట్లేనని తెలుస్తోంది. మరమ్మతుల పనుల కోసం పిలిచిన టెండర్లు సకాలంలో ఖరారు కాకపోవడంతో పాటు మేజర్‌కు నీటి విడుదల జరుగుతున్నందున పనులు ప్రారంభించే అవకాశం కనిపించడం లేదు. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత యాసంగి సీజన్‌లో తూము ద్వారా కాల్వలకు నీటి విడుదల సమయంలోనే రిటైనింగ్ వాల్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. రిటైనింగ్ వాల్ కూలిపోవడంతో అక్కడ పెద్ద గొయ్యి ఏర్పడింది. దీనికి తోడు కాల్వకు పలుచోట్ల పగుళ్లు ఏర్పడి లైనింగ్ కూడా దెబ్బతిన్నది. కాల్వలకు నీటి విడుదల చేస్తున్నందున ఆ సమయంలో రిటైనింగ్ వాల్ నిర్మించడం వంటి పనులు చేయడం కుదరలేదు. దీంతో నీటి విడుదల నిలిపివేసిన తర్వాత అంటే వేసవిలో మరమ్మతుల పనులు చేసేందుకు ఎన్నెస్పీ అధికారులు రూ.10.10 లక్షలకు టెండర్లు పిలిచారు. కానీ మూడుసార్లు టెండర్లు పిలిచినా పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో సకాలంలో టెండర్ ఖరారు కాలేదు. ఈలోగా వేసవి వెళ్లిపోయి వానాకాలం వచ్చింది. ఎట్టకేలకు నాలుగోసారి టెండర్ ఖరారైంది. త్వరలో రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టాలని అధికారులు భావించారు. కానీ తాగునీటి అవసరాల పేరిట ప్రభుత్వం ఎడమకాల్వకు నీటిని విడుదల చేసింది. ఆయకట్టు ప్రాంతంలో నారుమళ్లను కాపాడేందుకు నీటిని వినియోగించుకోవాలని సూచించింది. నిత్యం ప్రధాన కాల్వకు రెండు వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నందున మేజర్‌కు నీటి విడుదల కొనసాగుతుంది. పైగా వచ్చే నెల మొదట్లో కాల్వలకు పూర్తి స్థాయిలో ..

- మిగతా 8వ పేజీలో...

సాగునీటి విడుదల సంతోషకరం

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నల్లగొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ, ఏఎమ్మార్పీ ప్రాజెక్టుకు సాగునీరు ఇవ్వడం సంతోషకరమని, నీటిని విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఏడాది జూలై ఆఖరివారంలో సాగునీరు విడుదల చేసేవారని, ఈ ఏడాది శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద రావడం వల్ల 10 రోజులు ముందుగానే నీటి విడుదల చేయడం వల్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. తుపాన్ ప్రభావంతో కూడా వర్షాలు ప్రారంభమవడంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రాష్ట్రాల్లో ఇచ్చే ఉచితాలపై నియంత్రణ తీసుకరావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గెలుపే ధ్యేయంగా ఉచితాలను ప్రకటించడం వల్ల రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందన్నారు. ప్రజలు ఉచితాల వల్ల పనులు మానేయడంతో ఇతర రాష్ట్రాల నుంచి 20లక్షల మందికి పైగా తెలంగాణకు వలస వచ్చినట్లు తెలిపారు. ఆఖరి బీహార్ నుంచి వచ్చిన వారే వరినాటు వేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సంస్కృతి పోవాలంటే అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. దేశంలో వ్యవసాయమే ప్రధానమైనదని, సాంకేతిక పరిజ్ఞానం వచ్చినా పనులు చేసే వారు కూడా అవసరమన్నారు. అధికారులు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని, ఒక్కొక్కరి వద్ద రూ.500 నుంచి రూ.600కోట్లు వెలుగు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాల కోసం అవినీతి చేయడం వల్ల వారి భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉంటుందన్నారు. ఉచిత వాగ్దానాలను ఇకపై చేయవద్దని సూచించారు. ప్రస్తుతం రాజకీయ నేతల వాడుతున్న భాషను ప్రజలు అస్యహించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష, అధికార పక్షం అన్న తేడా లేకుండా వాడుతున్న భాష వల్ల భవిష్యత్తు తరాలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ పదవులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎన్నికల సమయంలో భారీగా వ్యయం చేయకుండా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్నికల కమిషన్, సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దల సభ సభ్యులు హుందాగా ఉండాలని, ఇటీవల ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, కవితల సంఘటన సభ బయటనే జరిగినా తనను బాగా కలచివేసిందన్నారు. బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రం గట్టిగా వ్యతిరేకించిందని, ఆ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతుందన్నారు.

పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే మండల కమిటీలు
- ఏఐసీసీ సెక్రటరీ, జిల్లా ఇన్‌చార్జి సంపత్‌కుమార్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టిగా పనిచేయాలి
- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, చిత్రంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి

నల్లగొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఏఐసీసీ సెక్రటరీ, జిల్లా ఇన్‌చార్జి సంపత్‌కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్ల కుటుంబ పాలన సాగించి ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలుపుతున్నారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం జోడెడ్లలాగా పనిచేస్తుందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలను వేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గం నుంచి ఇద్దరికి రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్, బోర్డు డైరెక్టర్లుగా సామాజిక సమతుల్యత పాటించి అవకాశం కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. మీ ఊరిలో మీరే రేవంత్‌రెడ్డి, మీరే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు. పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు స్థానికసంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో అందరూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నాయకులు వంగూరి లక్ష్మయ్య, పాశం రాంరెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మనిమద్ది సుమన్, గడ్డం అనుప్‌రెడ్డి, కూసుకుంట్ల రాజిరెడ్డి, ఆలకుంట్ల నాగరత్నంరాజు, వెంకట్‌రెడ్డి, కోటి, సుభాష్‌యాదవ్, శ్రీనివాస్, అరుణాకర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, అశోక్‌సుందర్, అనిల్, యాదగిరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి



సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ సమావేశంలో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

దేవరకొండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. దేవరకొండ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిమెంట్ షాపుల యాజమాన్యాలు, కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు సమగ్రచట్టం లేకపోవడంతో లక్షలాదిమంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏఐటీయూసీ సిమెంట్ షాపుల యాజమాన్యంతో జరిగిన చర్చలలో పరస్పర అంగీకారం మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు పెంచినట్లు తెలిపారు. రెండేళ్లకు ఒకసారి జరిగే ఒప్పందంలో భాగంగా గతంలో ఇచ్చే రేట్ల కంటే 16 శాతం అదనంగా హమాలీ రేట్లు పెంచినట్లు తెలిపారు. హమాలీ రేట్లతో పాటు గ్రూపు ఇన్సూరెన్స్, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తీర్మానించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, నాయకులు వెంకట్రాములు, మల్లయ్య, సిమెంట్‌షాపుల యజమానులు మారేపాకల సురేష్‌గౌడ్, కుంచకూరి ఆనంద్, బాలస్వామి, రవికుమార్, హమాలీ యూనియన్ అధ్యక్షుడు నీల వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న వీరేపల్లి వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, జూలై 21(ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌లో వ్యవసాయ పనులు ప్రారంభమైనందున రైతులకు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులు, యూరియాను అందుబాటులో ఉంచాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం సీజన్ కొనసాగుతున్నందున రైతులు నారుమడులు పెంచుకుని నాటువేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సాగుకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రప్రభుత్వం ఎరువుల సబ్సిడీలను పెంచాలని కోరారు. కార్యక్రమంలో మండల రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు, వెంకన్న,వస్కుల సూర్యం, బిక్షం, సాయన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

బాధితులకు సత్వరన్యాయం జరిగేలా చూడాలి

ఎస్పీ శరత్‌చంద్రపవార్



బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, జూలై 21 (ఆంధ్రజ్యోతి): న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశించారు. ప్రతీ సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 38 మంది అర్జీదారులతో ఆయన నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

శ్రమైక జీవనం..



ఇన్నాళ్లు వరణుడి కరుణకోసం ఎదురు చూసిన రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఓవైపు వర్షం కురుస్తుండగా.. మరోవైపు మహిళా రైతులు వ్యవసాయ పనులు చేస్తూ బిజీగా మారారు. ఈ దృశ్యాలు నల్లగొండ మండల పరిధిలో కన్పించాయి.

ఫొటోలు: స్టాఫ్ ఫొటోగ్రాఫర్-నల్లగొండ

స్పిరిట్‌తో నకిలీ మద్యం తయారీ

- రామాపురంలో పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు
- ఏపీ రాష్ట్రానికి తరలించేందుకు ప్రయత్నాలు

అతి తక్కువ ఖర్చు, వ్యయంతో నకిలీ మద్యం తయారీకి ఉపయోగించే స్పిరిట్‌ను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయాలు పెరిగిన కొన్నాళ్లుగా స్పిరిట్ విషయాన్ని చాలామంది మరిచిపోయారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు స్పిరిట్‌తో నకిలీ మద్యాన్ని తయారు చేసి తరలించేందుకు సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం రామాపురంలో నిల్వ చేసిన స్పిరిట్‌ను పట్టుకున్నారు.

వివరాలు 6లో

ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య

అఫిడవిట్‌పై నేడు విచారణ

తప్పుడు సమాచారం ఇచ్చారంటూ సామాజిక కార్యకర్త ఫిర్యాదు

భువనగిరి(కలెక్టరేట్), జూలై 21 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఎన్నికల సమయంలో దాఖలు చేసిన అఫిడవిట్‌పై నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ నెల 22న విచారణ జరగనుంది. అఫిడవిట్‌లో తప్పుడు వివరాలు నమోదు చేశారని తుర్కపల్లి మండలానికి చెందిన సామాజిక కార్యకర్త బొడుసు మహేష్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో విచారణ చేయాలని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు బదిలీచేసింది. 2023 శాసనసభ ఎన్నికల సమయంలో ఆలేరు నుంచి పోటీచేసిన బీర్ల అయిలయ్య తన అఫిడవిట్‌లో భార్య పేరు బీర్ల అనిత పేరిట ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారన్నారు. ఆమె అసలు పేరు సుబ్బారు మహేంద్ర కాగా ఆమె పేరిట ఆస్తులు ఉన్నాయని, వాటిని తన అఫిడవిట్‌లో పేర్కొనలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. 2023 ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా తాను పోటీచేయగా, తన అఫిడవిట్‌లో చిన్న అక్షర తప్పిదం కారణంగా తన నామినేషన్ తిరస్కరించిన నేపథ్యంలో అయిలయ్యపై కూడా అనర్హత వేటు వేసి ఆర్టికల్ 226 పీపుల్స్ రిప్రజెంటేషన్ యాక్ట్ కింద ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న తనను ఎంపిక చేయాలని బొడుసు మహేష్ తన ఫిర్యాదులో డిమాండ్‌చేశారు. ఈ పిటీషన్‌పై ఈ ఏడాది ఏప్రిల్ 24న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కౌంటర్ పిటీషన్ దాఖలు చేశారు. తన భార్య పేరు సుబ్బారు మహేంద్ర కాగా, జాతకాల రీత్యా అనితగా మార్చుకున్నట్లు అందులో పేర్కొన్నారు. హడావుడిగా అఫిడవిట్ తయారుచేశారని, ఉద్దేశపూర్వకంగా చేసినవి కావని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 22న నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో అఫిడవిట్‌పై విచారణ నిర్వహించనున్నారు.

భూవివాదంతో రైతు బలవన్మరణం



బద్దవారిగూడెంలో రైతు మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

చింతపల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): భూ వివాదం నేపథ్యంలో మానసికంగా వేధిస్తున్నారనే ఆవేదనతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం బద్దవారిగూడెంలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కడారి చంద్రయ్య(55) రెండు ఎకరాలు భూమి సాగుచేసుకుంటూ, గొర్రెల కాపరిగా పని చేస్తున్నాడు. పొలానికి సమీపంలో ఉండే వారాల రామచంద్రయ్య, వారాల జగదీష్, కనకటి ఈశ్వరమ్మ, వారాల రేణుక, వారాల రామేశ్వరమ్మలతో కొంతకాలంగా భూవివాదం నడుస్తోంది. సోమవారం ఉదయం ఏడు గంటల సమయంలో పొలానికి వెళ్లిన చంద్రయ్య కుమారుడు కడారి నరేందర్‌కు తండ్రి చెట్టుకు ఉరివేసుకుని ఉండటాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారాల రామచంద్రయ్య, వారాల జగదీష్, కనకటి ఈశ్వరమ్మ, వారాల రేణుక, వారాల రామేశ్వరమ్మలు కొంతకాలంగా మానసికంగా వేధిస్తూ, నేరపూరిత కేసులతో బెదిరిస్తూ జైలుకు పంపిస్తామని పలుమార్లు హెచ్చరించటంతో మనస్తాపంతో చంద్రయ్య ఆత్మహత్య చేసుకున్నాడని భార్య ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమూర్తి తెలిపారు.

ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి



ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్, రంజిత్ మృతదేహం

సంస్థాన్‌నారాయణపురం, జూలై 21 (ఆంధ్రజ్యోతి) :యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురంలో ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు. చౌటుప్పల మండలం పీపల్‌పహాడ్ గ్రామానికి చెందిన దండుగుల రంజిత్(32) ట్రాక్టర్ నడుపుకుంటూ రంగారెడ్డి జిల్లా ఆరుట్ల వైపు వెళ్తున్నాడు. మండలంలోని కడీలబాయితండా మూలమలుపు వద్ద ఎదురుగా డీసీఎం వాహనం వచ్చింది. దీంతో రోడ్డు దిగి ముందుకు వెళ్తుండగా ముందు ఉన్న గుంతను గమనించకపోవడంతో అదుపుతప్పి అందులోకి దూసుకెళ్లి ట్రాక్టర్ బోల్తాపడింది. డ్రైవర్ రంజిత్ ట్రాక్టర్ కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రంజిత్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వఆసుపత్రికి తరలించారు.

అదుపుతప్పి మినీ పాలవ్యాన్ బోల్తా

మర్రిగూడ, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : అతివేగంతో అదుపుతప్పిన మినీ పాలవ్యాన్ బోల్తాపడింది. ఈ ప్రమాదం సోమవారం నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని రాజపేటతండా సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శివన్నగూడెం నుంచి మర్రిగూడ మండలకేంద్రంలో ఉన్న విజయ పాల డెయిరీకి సంబంధించిన మినీ పాలవ్యాన్ మర్రిగూడకు వస్తోంది. రాజపేటతండా గ్రామశివారులోని మలుపు వద్ద అతివేగంగా రావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలోకి పల్టీకొట్టింది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రజలు తెలిపారు. ఈ ఘటనలో వాహనంలో ఉన్న ఇద్దరికి ఎటువంటి గాయాలు కాలేదు. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలకేంద్రంలోని విజయ డెయిరీకి చెందిన ప్రధానకార్యాలయానికి మర్రిగూడ మండలకేంద్రం నుంచి పాలు తీసుకెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు



గంధం త్రివేణి

భువనగిరి రూరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట దైవదర్శనానికి వచ్చిన మహిళ అదృశ్యమైన సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెంలో జరిగింది. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో అనిల్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ జీడిమెట్లలోని గాజులరామారానికి చెందిన గంధం త్రివేణి ఈ నెల 17న స్నేహితురాలు రమ్యతో కలిసి యాదగిరిగుట్ట దైవదర్శనానికి వెళ్తున్నానని భర్తతో చెప్పి వచ్చింది. భర్త ఎక్కడ ఉన్నావని ఫోన్ చేసి అడగ్గా తాను భువనగిరి మండలం వడాయిగూడెంలోని ఓ లాడ్జిలో బస చేస్తున్నానని చెప్పింది. నాలుగు రోజుల వరకు త్రివేణి ఇంటికి రాకపోవడం, ఫోన్ స్విచ్ ఆఫ్ అయిఉండడంతో చుట్టుపక్కల బంధువుల, స్నేహితుల ఇళ్లలో ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో త్రివేణి తల్లి గంధం నాగేంద్రమ్మ సోమవారం భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి తన కుమార్తె అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. ఈమేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో అనిల్‌కుమార్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712662472 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఐదుగురు జూదరుల అరెస్ట్

ఆత్మకూరు(ఎం), జూలై 21 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలకేంద్రంలో పేకాడుతున్న ఐదుగురిని ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ సైదులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం మండలకేంద్రానికి చెందిన సామ కృష్ణారెడ్డి తన దుకాణం రెండో అంతస్తులో ప్రతి రోజూ పేకాట క్లబ్ నిర్వహిస్తుంటారు. సోమవారం భువనగిరి ఎస్వోటీ పోలీసులు కృష్ణారెడ్డి దుకాణంపై దాడి చేయగా సామ కృష్ణారెడ్డి(పోసానికుంట), ఎరుకల పాపయ్య(తుక్కపురం), బోడ శ్రీనివాస్(రాయిపల్లి), జెట్ట ధనుంజయ్య(రాయిపల్లి), బుతరాజు సతీష్(రాయిపల్లి) పేకాట ఆడుతుండగా పట్టుకున్నారు. వారి నుంచి రూ.8,440 నగదు, ఐదు మొబైల్‌ఫోన్లు, మూడు సెట్ల పేకముక్కలు స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గిరిజన యువతుల వేడుక తీజ్

లంబాడ, గిరిజన తండాల్లో తీజ్ సందడి మొదలైంది. వారి పండగల్లో తీజ్ ప్రత్యేకమైంది. ఆధునిక పోకడలతో అనాది ఆచారాలు అంతరిస్తున్నప్పటికీ గిరిజన యువతులు మాత్రం ప్రతీ ఏటా తీజ్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఆషాఢ మాసం చివరివారం నుంచి శ్రావణమాసం రెండో వారం వరకు తండాల్లో తీజ్ పండుగ కోలాహలం ఉంటుంది. తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు సేవాలాల్ మహరాజ్ దండి మేరామ్మయాడీలను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. జాతేర్ అమ్మాయిలు, వడ్తియా అబ్బాయిలకు (వివాహానికి అనుమతులు ఉన్న రెండు వర్గాల వారు) మధ్య జరిగే తియ్యని అనుబంధాల వేడుక తీజ్. మంచి భర్త రావాలని పెళ్లి కాని యువతులు ఈ వేడుకలను జరుపుకుంటారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట)





సంప్రదాయబద్ధంగా ప్రతి ఏటా వర్షాకాలం ఆరంభంలో గిరిజనులు జరుపుకునే తీజ్ పండుగ వేడుకలు తండాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలతో తండాలు కళకళలాడుతున్నాయి. ఈ పండగను మొలకల పండగ అని కూడా అంటారు. యువతులు తీజ్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల పేర్లతో ఉత్సాహంగా పండుగను నిర్వహిస్తారు.

పండుగకు బీజం పడిందిలా

లంబాడీలు మొదట్లో ఊరురా పశువులను కాస్తూ సంచార జీవనాన్ని గడిపేవారు. ఈ క్రమంలో తమ ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జాతి విలువను తెలుపుతూ లంబాడీల్లో ఐక్యతకు కృషి చేశారు. దీంతో ఎక్కడి వారు అక్కడే తండాలను ఏర్పాటుచేసుకొని జీవించడం ప్రారంభించారు. ఒకసారి ఆకస్మాత్తుగా వ్యాపించిన కలరావ్యాధితో తండాలు అతలాకుతలమయ్యాయి. ఈ క్రమంలో పెద్దసంఖ్యలో మృత్యువాతపడ్డారు. ఆ సమయంలో కొంతమంది తండా పెద్దలు సమావేశమై తమ కుల దేవతలు సేవాలాల్ మహారాజ్, మేరమ్మయాడీలను కొలవడం మొదలుపెట్టారు. ఈ తరుణంలో ఓ మహిళకు దేవత కలలోకి వచ్చి పెళ్లికాని యువతులు, యువకులు, తండాల ప్రజలు కుల దేవతులకు భక్తిశ్రద్ధలతో పూజలుచేస్తే వ్యాధులు తగ్గుతాయని పలికింది. మరుక్షణంలో వారు పూజలు చేయడంతో వ్యాధులు తగ్గుముఖంపట్టడంతో అప్పటినుంచి ప్రతి ఏటా గిరిజన తండాల్లో తీజ్ ఉత్సవాలను జరుపుతుంటారు.

పండుగ ముగింపు వేడుకలు

తీజ్ పండుగకు ముగింపు అసలు ఘట్టం ఉంటుంది.ఆ రోజు ఉదయం తండాలోని ప్రతీ ఇంటి నుంచి బియ్యపు పిండి, బెల్లం, నెయ్యి సేకరించి గోధుమ నారు ఏర్పాటుచేసిన ప్రాంతంలో కుల దేవతలకు నైవేద్యం పెడతారు. తండా వాసుల సమక్షంలో హోమ గుండాన్ని ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తదనంతరం మేరమ్మయాడీకి యాటపోతులను బలిదానం చేస్తారు. ఆ తరువాత గ్రామస్థులంతా మానవహారంగా యువతులు నిలబడగా పాటలుపాడుతూ గోధుమ నారును శిబ్బుల్లో నుంచి కొన్నింటిని తెంచి వారి జేబులో పెట్టి తలపాగలో గుచ్చి ఆటలాడుతారు. మిగత నారును మగవారికి ఇస్తారు. బుట్టలను నిమజ్జనం తీసుకెళ్లేప్పుడు మధ్యలో యువతులు నానబెట్టిన శనగలను రేగుముళ్లకు గుచ్చగా యువకులు ఆ శనిగలను రాలగొట్టి యువతులను ఆటపట్టిస్తారు. శిబ్బులతో ఊరేగింపుగా ఊరంతా భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ వెళ్లి దగ్గరలోని చెరువులు, కుంటల్లో యువతుల నుంచి లాక్కుని నిమజ్జనం చేస్తారు. తొమ్మిది రోజులు ఉపవాస దీక్షలు ఉన్న యువతులు దీక్ష విరమిస్తారు. ఇంటివద్ద నుంచి తీసుకువచ్చిన జొన్నరొట్టెలు, ఆకుల కూరలతో చేసిన అల్పాహారాన్ని తీసుకుంటారు. దీంతో తీజ్ పండుగ ముగుస్తుంది.

గిరిజనులకు తీజ్ పండుగ ఎంతో ప్రధానం



గిరిజనులకు పండుగ మిగతా వారి కంటే ప్రత్యేకం. అందులో తీజ్ పండుగ యువతులకు సంబంధించనది. ఎంత దూరంలో ఉన్న ఆడ పిల్లలనైనా ఈ పండుగకు ఇంటికి తీసుకొస్తాం. ప్రతీ తండా యువతుల ఆటపాటలతో సందడి నెలకొంటుంది. ఒకేచోట కలిసి జరుపుకోవడం ఆనవాయితీ.

బానోతు బాలునాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

సంతోషంగా జరుపుకుంటాం



ఆషాఢమాసం చివరిలో తీజ్ పండుగను ప్రారంభిస్తాం. తొమ్మిదిరోజుల పాటు సంతోషంగా జరుపుకుంటారు. మంచి భర్త రావాలని ప్రతీ లంబాడి యువతి కోరుకుంటుంది. తాము పెంచిన గోధుమలు మంచి నారుగా పెరిగితే చూసి సంతోషిస్తారు. మంచి భర్త వస్తాడని భావిస్తారు.

బానోతు శాంతి, కాల్వపల్లితండా

పండుగను జరుపుకుంటారిలా..

తీజ్ పండగ తమ ఆరాధ్య దేవతలైన సీత్లాభవానీ, మేరమ్మయాడీలు అక్కాచెల్లెలు. మొదట తండాలోని యువతులు ఆదివారం రోజు తండా పెద్దమనుషులు వద్దకు వెళ్లి తీజ్ పండగను జరపాలని కోరుతారు. ఈ మేరకు పెద్ద మనుషులు సమావేశమై చర్చించి(మేరమ్మయాడీ పండగ) విప్పే పండగ చేస్తారు. సోమవారం, మంగళవారం లంబాడీలు సీత్లా భవాని(ఊరు బయటికి) వద్దకు వెళ్తారు. శ్రావణమాసంలో ఒక బుధవారం తండాలోని యువతలు కొన్ని గోధుమ విత్తనాలను నానబెడతారు. ఆ తరువాత వెదురు పుల్లలతో అల్లిన చిన్న శిబ్బు(బుట్ట)లో పుట్టమట్టి ఎరువును కలిపి ఉంచుతారు. తండాలోని గ్రామాదేవత ఆలయం వద్ద ప్రత్యేకంగా బుట్టల కోసం పందిరి ఏర్పాటుచేస్తారు. ఆ తరువాత నానాబోసిన గోధుమలను బట్టలో వేసి కలుపుతారు. ఈ శిబ్బులకు రోజు మూడుసార్లు పెళ్లి కాని యువతులు నీళ్లు పోస్తూ పాటలు పాడుతూ పూజలు చేస్తుంటారు. ఒక్కో బుట్టకు ఒక్కో యువతుల పేర్లు పెడతారు. మరికొంత మంది తమ బంధువుల్లో ఇళ్లల్లో పెళ్లికాని యువతుల పేరున బుట్టలు పెడతారు. శిబ్బులకు ఇలా భక్తిశ్రద్ధలతో ఏడు రోజులు నీళ్లు పోసి పూజలు నిర్వహిస్తారు. ఎనిమిదో రోజు ఘుణఘూర్(ఢమోలీ) అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక బొమ్మలు తయారుచేసి వారికి పెళ్లి చేసి ఆటలాడుకుంటారు. తొమ్మిదో రోజు సేవాబాయి అనే పిత్రుదేవుడికి శాఖాహారం నైవేద్యంగా వండిపెడతారు. తొమ్మిది రోజుల పాటు పోసిన నీళ్లతో గోధుమలు మొలకెత్తి పచ్చబడతాయి. ఈ గోధుమ నారునే తీజ్ అంటారు. పండగ రోజు తెల్లవారుజామునే యువతీ, యువకులు సాంప్రదాయబద్ధంగా ముస్తాబై గోధుమతో ఉన్న శిబ్బులను తీసుకొని పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ కోలాహలంగా ఆడుకుంటారు.

స్పిరిట్‌తో నకిలీ మద్యం?

- **840 లీటర్ల నకిలీ మద్యం స్వాధీనం**
- **ఏపీ రాష్ట్రానికి తరలించేందుకు యత్నం**

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట)



రామాపురంలో నకిలీ మద్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

చాలా ఏళ్ల తర్వాత సూర్యాపేట జిల్లాలో స్పిరిట్‌ను పట్టుకున్నారు. మేళ్లచెర్వు మండలం రామాపురంలో 840లీటర్ల స్పిరిట్‌ను నిల్వ చేసి ఉంచగా ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.20 లక్షల వరకు ఉంటుంది. స్పిరిట్‌తో పాటు 34 విస్కీ కాటన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. నకిలీ మద్యం తయారీలో ఈ స్పిరిట్‌ను వినియోగిస్తారు. గతంలో ఎక్కువగా ఎన్నికల్లో పంచడానికి వినియోగించేవారు. బాటిల్‌లో ముప్పావు నీటిలో పావుభాగం స్పిరిట్ కలిపితే విస్కీలా తయారవుతుంది. రూ.20 లక్షలతో రూ. కోటి విలువైన నకిలీ మద్యాన్ని తయారు చేయాలనే తలంపుతో ఈ దందా పెద్దఎత్తున సాగిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరంగా ఉంటుంది. ఎక్కువ మోతాదుల్లో ఖాళీ బాటిల్‌లో 1/4శాతం కన్నా ఎక్కువగా స్పిరిట్ కలిస్తే వెంటనే అనారోగ్యం పాలవుతారు. ఒక్కోసారి ఈ మద్యం తాగి చనిపోయే ప్రమాదం కూడా ఉంది. హైదరాబాద్‌లోని ఓ ఫార్మ కంపెనీ నుంచి ఈ స్పిరిట్‌ను కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో 20 రోజుల కిందటే ఈ స్పిరిట్‌ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఖాళీ బాటిల్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ లోగా రాష్ట్ర టాస్క్‌ఫోర్స్, హుజూర్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు.

వైన్స్, బార్లు, బెల్ట్ దుకాణాల్లో వినియోగం

స్పిరిట్‌ను కొన్నిబార్లు, వైన్స్‌లు, బెల్ట్ దుకాణాల్లో వినియోగిస్తున్నారు. ఖరీదైన మద్యంలో బాటిల్ మూతను చాకచక్యంగా తీసి దానిలో కొంత స్పిరిట్‌ను, మంచినీటిని కలుపుతారు. వినియోగదారులకు ఎటువంటి అనుమానం రాకుండా ఖరీదైన మద్యం ఫుల్‌బాటిల్‌లో నింపుతారు. అలాంటి వాటిని స్వాధీనం చేసుకుని జిల్లాకేంద్రంలో కొన్ని బార్లపై అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేసి జరిమానా విధించిన ఘటనలు కూడా ఉన్నాయి. కొన్ని బార్లు, వైన్స్‌లలో అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ దందా కొనసాగిస్తున్నట్లు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

మూతలు తీసే స్పెషలిస్టులు

ఖరీదైన మద్యంలో స్పిరిట్‌నే కాకుండా తక్కువ ధర కలిగిన మద్యాన్ని కూడా కలిపి విక్రయాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేరున్న మద్యం ఫుల్‌బాటిల్‌లో కనీసం 30శాతం తక్కువ ధర మద్యం కలిపితే ఎటువంటి అనుమానం రాదు. ఇలా అనేక ఖరీదైన మద్యం బాటిళ్లలో తక్కువ ధర మద్యం కలిపి లాభాలు గడిస్తున్నారు. ఇందుకోసం మూతలు తీసే స్పెషలిస్టులు తిరిగి మూతలు యథా విధిగాబిగించేస్తారు. దీనివల్ల వినియోగదారులకు అనుమానం రాదు. ఇలా కలిపే వారికి నెలనెల జీతాలు కూడా ఇస్తారు.

బెల్ట్‌షాపుల్లో విపరీతమైన దందా

బెల్ట్‌షాపుల్లో కల్తీ మద్యం దందా విపరీతంగా నడుస్తోంది. బెల్ట్ దుకాణాలు నిర్వహించడమే తప్పయితే ఇక్కడా ఖరీదైన మద్యంలో తక్కువ రకం మద్యం కలిపి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. కొంత మంది బెల్ట్‌షాపుల యజమానులు ఏకంగా స్పిరిట్, నీళ్ళు, రుచిరావడానికి ఎసెన్స్ కూడా కలుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలామంది నకిలీ మద్యాన్ని తాగి ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు నకిలీ మద్యంపై నిఘా వేసి కట్టడి చేసి అరికట్టాల్సి ఉండగా నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

స్పిరిట్ విక్రయాల్లపై నిఘా పెడుతున్నాం

స్పిరిట్ విక్రయించే వారిపై నిఘా పెట్టాం. వైన్స్‌లు, బార్లల్లో తరచూ తనిఖీలు చేసి కల్తీమద్యం విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటున్నాం. కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరంగా వైన్స్, బార్లను మూసివేస్తాం. ఎటువంటి మామూళ్లు తీసుకోవడంలేదు.

లక్ష్మణ్‌నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, సూర్యాపేట జిల్లా

అంగన్‌వాడీ కేంద్రంపై వానరాల దాడి



కేతేపల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలకేంద్రంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలోని చొరబడిన వానరాల గుంపు కోడిగుడ్లు, పుస్తకాలు, బియ్యం బస్తాలను ధ్వంసం చేశాయి. కొన్నేళ్ల నుంచి స్థానికంగా కోతులు గుంపులు, గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ క్రమంలో ఆది, సోమవారాలు సెలవులు కావడంతో అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరవలేదు. కోతుల గుంపు స్థానిక ఎస్సీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలోకి రక్షణలేని వెంటిలేటర్‌లలో నుంచి లోపలకు చొరబడి కోడిగుడ్లను ధ్వంసం చేశాయి. కొన్నింటిని బయటకు తీసుకెళ్లిన కోతులు పరిసరాల్లోని ఇళ్లలో పడేశాయి. అంగన్‌వాడీలోని బియ్యం బస్తాలు, పుస్తకాలను చింపి చిందరవందర చేశాయి. పరిసర గృహాలవారు ఇచ్చిన సమాచారంతో ఆయా మేరమ్మ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి కోతుల గుంపును చెదరగొట్టి వెంటిలేటర్‌లకు ముళ్లకంపను రక్షణగా పెట్టివెళ్లింది. అయినా సోమవారం వెంటలేటర్‌లలోని ముళ్లకంపను తొలగించిన వానరాలు మరోసారి అంగన్‌వాడీలోకి చొరబడి మిగిలిన కోడిగుడ్లను ధ్వంసం చేశాయి. బియ్యం బస్తాలను చింపి గదినిండా వెదజల్లాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కోతులబెడదను నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రభుత్వ బడులపై పెరిగిన నమ్మకం



గుండెపురి గ్రామంలో బడిబాటలో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు(ఫైల్)

తిరుమలగిరి రూరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో ప్రభుత్వ బడులపై నమ్మకం పెరుగుతోంది. ఉపాధ్యాయుల కృషి, మౌలిక వసతుల కల్పనతో విద్యార్థుల నమోదు సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మండలంలో మొత్తం 44 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 34 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 6 ఉన్నత, 1 కస్తూర్బా, 1ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. 2024- 25లో 2,335 మంది విద్యార్థులు విద్యనభ్యసించగా, 2025-26లో 2,779 మందికి చేరారు. గతేడాది కన్నా 444 మంది విద్యార్థులు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలో చేరారు. ఇందుకు చాలా కారణాలు ఉన్నాయంటున్నారు. జిల్లాలో అందరికంటే ముందే బడిబాట కార్యక్రమం ప్రారంభించారు.

ఉపాధ్యాయుల కృషి, గ్రామస్థుల సహకారం

పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెరగడానికి ఉపాధ్యాయుల కృషితో పాటు గ్రామస్థులు, తల్లిదండ్రులు, యువజన సంఘాల సహకారం ఉంది. ఇటీవల జలాల్‌పూరంలోని ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థి ముత్తినేని సత్యం స్మార్ట్ టీవీ, తొండ ఉన్నత పాఠశాలకు నెమరుగొమ్ముల గౌతమరావు రూ.2 లక్షల విలువ గల కంప్యూటర్ టేబుల్స్, ల్యాబ్ బెంచీలు, సీసీ కెమెరాలు, సౌండ్ సిస్టమ్‌ను బహుకరించారు. దీనికితోడు కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే అడ్మిషన్ చేయించడం మిగతా వారికి స్ఫూర్తిగా నిలిచింది. ఇదిలా ఉండగా విడివిడిగా చూస్తే కొన్ని పాఠశాలల్లో విద్యార్థు సంఖ్య తక్కువగా ఉంది. మండలంలో 13 ప్రాథమిక పాఠశాలల్లో 13 ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. 9 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 10లోపే ఉంది. మిగతా నాలుగు పాఠశాలల్లో 15 లోపు ఉంది. మొత్తం 44 పాఠశాలల్లో 8 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గినట్టు రికార్డులు చెబుతున్నాయి. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు, గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు, యువజన సంఘాల కృషి ఉన్నచోట విద్యార్థుల సంఖ్య పెరగడంతో మౌలిక వసతుల కల్పన కూడా పెరిగింది.

ఉపాధ్యాయుల కృషితో



మా గ్రామంలో ఉపాధ్యాయులందరూ సమ ష్టిగా పూర్వవిద్యార్థుల సహకారం తీసుకొని, బడిబాట ప్రకటించకముందే గ్రామంలో ఇంటింటికీ తిరిగారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలపై అవగాహన కల్పించడంతో తల్లిదండ్రులు అంగీకరించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారు.

వెంకన్న, పూర్వ విద్యార్థి, తొండ.

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రభుత్వ బడుల్లో ఈ ఏడాది 444 మంది విద్యార్థులు పెరిగారు. ఇందులో అందరి కృషి ఉంది. సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

శాంతయ్య, ఎంఈవో, తిరుమలగిరి

ఉపాధ్యాయుల హామీతో చేర్పించా..



ఉపాధ్యాయులు బడిబాటతో మొదలుకొని నిరంతరం తల్లిదండ్రులను కలిసి పిల్లల బాధ్యతలను తీసుకున్నారు. బడికి పంపే బాధ్యత మీది- చదివించే బాధ్యత మాది అని హామీ ఇవ్వడంతో చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపారు. గతంలో మా పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపా. ఈ దఫా ప్రభుత్వ పాఠశాలకు పంపుతున్నా.

గొడుగు రమేష్. తొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థి తండ్రి

అందరి కృషితో



మా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పూర్వ విద్యార్థులు, గ్రామపెద్దల సహకారం ఉంది. వారి కృషితో 35 మంది విద్యార్థులను పెంచుకోగలిగాం. నిత్యం మా పాఠశాలలో జరుగుతున్న పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాలను గ్రామస్థులకు తెలియజేస్తున్నాం. అంతేకాకుండా వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నాం. దీంతో పాఠశాలకు వచ్చే వారి సంఖ్య పెరిగింది. 539 మార్కులతో మండలంలో మా పాఠశాల విద్యార్థిని 4వ స్థానంలో నిలిచింది.

వీ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి హెచ్‌ఎం, జడ్పీహెచ్‌ఎస్ తొండ గ్రామం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆకతాయిలు, పోకిరీలపై ఉక్కుపాదం

యాదగిరిగుట్ట డివిజన్ మహిళా ఎస్ఐ రూపశ్రీ



మహిళలపట్ల అసభ్యంగా వ్యవహరించే ఆకతాయిలు, పోకిరీలపై ఉక్కుపాదం మోపుతామని యాదగిరి గుట్ట డివిజన్ మహిళా ఎస్ఐ. నల్లపు రూపశ్రీ అన్నారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.
-(ఆంధ్రజ్యోతి-యాదగిరిగుట్ట రూరల్)

ఆంధ్రజ్యోతి: మహిళలు, విద్యార్థినులను వేధించే పోకిరీలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?.

ఎస్ఐ: మహిళలు, విద్యార్థినులను వేధించి ఇబ్బందులకు గురిచేస్తే పోకిరీలకు ముందుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తాం. అప్పటికీ వారిలో మార్పు రాకపోతే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ఉక్కుపాదం మోపుతాం.

ఆంధ్రజ్యోతి: అమాయక యువతులకు డబ్బు ఎరచూపించి, పడుపు వృత్తిలోకి దింపి, వారి జీవితాలను బలిచేసే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఎస్ఐ: అమాయక పేదప్రజలను నమ్మించి పడుపు వృత్తిలోకి దింపే వ్యక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలి పెట్టం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటా. తిరిగి అలాంటి అవకాశాలకు తావివ్వకుండా క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపుతాం.

ఆంధ్రజ్యోతి: కొంతమంది మహిళలు డ్రగ్స్‌కు, మత్తుకులోనై వారి జీవితాలతో పాటుగా కుటుంబాలను నాశనం చేస్తున్నారు. వారిని డ్రగ్స్ బారి నుంచి ఎలా నియంత్రిస్తారు?.

ఎస్ఐ: మహిళలు డ్రగ్స్ మద్యం బానిసలు కాకుండా కళాశాలలు, పాఠశాలల్లోని విద్యార్థులు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక చైతన్య సదస్సులు ఏర్పాటు చేస్తాం. డ్రగ్స్ మద్యం సేవించడంతో కలిగే అనర్థాలను మహిళలకు వివరించి, వాటిని విక్రయించినా, ప్రోత్సహించినా కఠినంగా శిక్షిస్తాం.

ఆంధ్రజ్యోతి: పోలీస్ కావాలనే ఎందుకు అనుకున్నారు?.

ఎస్ఐ: మా నాన్న కోరిక మేరకు పోలీస్ ఉద్యోగం సాధించా. సమాజంలో మహిళలపై జరుగుతున్న వేధింపులు, హింసను అరికట్టి మహిళలను రక్షించాలన్నాదే ప్రధాన లక్ష్యం. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మొదటగా బాధ్యతలు చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నా.

పాలేరు వాగుపై వాలిన ఇసుక మాఫియా

- పట్టపగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ తరలింపు
- పట్టించుకోని రెవెన్యూ, పోలీసులు

మోతె మండలంలోని ఉర్లుగొండ-నర్సింహాపురం గ్రామాల మధ్యం ఉన్న పాలేరు వాగు పై ఇసుక మాఫియా వాలింది. ఇసుకను అక్రమంగా వందల ట్రాక్టర్లపై రేయింబవళ్లూ తరలిస్తున్నా రెవెన్యూ అధికారులు, పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అధికారులు మాత్రం పట్టించుకున్న పాపానపోవడం లేదు. దీంతో ఇసుక అక్రమార్కులది ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది.

(ఆంధ్రజ్యోతి - మోతె)



మోతె మండలం ఉర్లుగొండ-నర్సింహాపురం గ్రామాల మధ్య పాలేరు వాగులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లు

ఇసుక అక్రమ రవాణాపై ఆర్డీవో వేణుమాధవ్ ఆదేశాలతో వంతెన వద్ద ఇసుక తరలించకుండా మోతె, నడిగూడెం పోలీస్‌స్టేషన్లకు చెందిన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. నర్సింహాపురం గ్రామానికి చెందిన ఇసుక అక్రమ వ్యాపారులు ఆ సిబ్బందిని మచ్చిక చేసుకున్నారని, దీంతో ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా ఇసుకను వందల ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తున్నా పోలీసులు స్పందించడంలేదని, ఒక్క తుమ్మగూడెం గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని, ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సువ్వలు తేలిన వంతెన

ఉర్లుగొండ-నర్సింహాపురం గ్రామాల మధ్య ఉన్న వెంతన కింద భాగంలో ఇసుకను తోడుతున్నందున కంకరతేలి, సువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. ఇసుకను వంతెన పిల్లర్ల వద్ద తోడుతున్నందున ప్రమాదం జరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఏరుకు ఆనుకుని వ్యవసాయ పొలాలు సేద్యం చేసుకుంటున్న రైతులు తమ పొలాల నుంచి ఇసుకను తరలించవద్దని చెబుతున్నా, కొందరు నాయకులు బెదిరిస్తున్నందున ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారు.

అధికార పార్టీ నాయకుల అండతోనే..

ఉర్లుగొండ, నర్సింహాపురం, తుమ్మగూడెం, రాయికుంటతండా, రంగాపురంతండా, నేరేడువాయి గ్రామాలకు చెందిన ట్రాక్టర్లు రోజు వందల ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నాయి. నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లు అతివేగంతో గ్రామాల్లో రాకపోకలు సాగిస్తున్నందున ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నర్సింహాపురం, ఉర్లుగొండ గ్రామాల్లోనే వందకు పైబడి టాక్టర్లు ఉండగా, వాటిలో సగానికి పైగా నెంబర్ ప్లేట్లు లేవని, వీటిల్లోనే ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. పోలీసులకు ట్రాక్టర్లు పట్టుబడితే అధికార పార్టీ నాయకులు పోలీసులకు, రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చి విడిపించడంతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటంలేదని స్థానికులు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టుకోకుండా చూస్తామని ఉర్లుగొండ, నర్సింహాపురం గ్రామాలకు చెందిన కొందరు సుమారు రూ.3.50లక్షల వసూలు చేసినట్లు సమాచారం.

మాయమైన లక్షల విలువైన డంపులు

సంఘమిత్ర తహసీల్దార్‌గా ఉన్న సమయంలో ఇసుకను అక్రమంగా నిల్వచేసిన వందల డంపులను సీజ్ చేసి 18 మందిపై కేసులు నమోదు చేశారు. ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నారు. ఓ నాయకుని అండతో ఆ ఇసుక డంపులను తరలించినట్లు సమాచారం. ౧. దర్జాగా ఇసుక అక్రమ రవాణా రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇసుక వ్యాపారులతో కుమ్మక్కైన పోలీసులను, రెవెన్యూ అధికారులను జిల్లా ఉన్నతాధికారులు గుర్తించి, చర్యలు తీసుకుంటే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడుతుందని రైతులు చెబుతున్నారు.

ఇసుకను అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేస్తాం

పాలేరు ఏరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటాం. ఏరు వద్ద ఇసుకను తరలించకుండా ఇటీవల పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశాం. గతంలో రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన డంపులను తరలించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. వాగు వద్ద రెవెన్యూ అధికారులను నియమిస్తాం.

● ఎం. వెంకన్న, తహసీల్దార్, మోతె

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు 31

చిట్యాలరూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): మధ్యలో చదువును ఆపిన వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చిట్యాల మండలం చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్‌లో ఓపెన్ టెన్త్, ఇంటర్ తరగతులను నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్ పానుగోతు సైదానాయక్, సహాయ కోర్డినేటర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాలతో మధ్యలో చదువును ఆపేసిన వారికి ఓపెన్ టెన్త్, పదో తరగతి పూర్తి చేసి ఆపేసిన వారికి ఓపెన్ ఇంటర్‌ను పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం నుంచి చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్‌లో తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఓపెన్ టెన్త్‌లో చేరే వారు ఈఏడాది ఆగస్టు 31వ తేదీకి 14సంవత్సరాలు నిండి ఉండి ఇదివరకు ఉన్నటువంటి విద్యార్హత పత్రాలు, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, టీసీలు రెండు జతల జిరాక్స్‌లు ఒక ఫొటో, ఓపెన్ ఇంటర్‌లో చేరే వారు ఈఏడాది ఆగస్టు 31 వరకు 15సం.లు నిండి ఉండి పదవతరగతి పాస్ మెమో,ఆధార్, కులధృవీకరణ పత్రం జిరాక్స్‌లను రెండు జతలతో పాటు ఒక ఫోటోను అందజేయాలని సూచించారు. వివరాల కోసం 944133 1489, 9441291637 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

'ఆసరా పింఛన్ పెంచాలి '

భువనగిరి రూరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు వృద్ధులు, వితంతువులు, బీడీ చేనేత, గీత కార్మికులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు పెన్షన్‌ను అందజేయాలని దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ డిమాండ్ చేశారు. సోమవారం పలు గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు.

పర్యావరణ పరిరక్షణలో ముందడుగు

నల్లగొండ రూరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణలో నల్లగొండ జిల్లా కారాగారం ముందడుగులో ఉంటోందని జైలర్ సీహెచ్. బాలకృష్ణ అన్నారు. డైరెక్టర్ జనరల్ జైలర్ ఆదేశాల మేరకు జిల్లా కారాగార పర్యవేక్షణ అధికారి ప్రమోద్ కుమార్ పర్యవేక్షణలో సోమవారం జిల్లా కారాగారం అధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా స్థానిక బంజరు భూముల్లో విత్తన బంతులు(సీడ్‌బాల్స్) వేసే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ సీడ్ బాల్స్ నాటడం, అందుకు కావాల్సిన పరికరాలను ఏర్పాటు చేసి, పచ్చదనం పెంపుదల కావాల్సిన మట్టి పరిరక్షణ, వాతావరణ సమతుల్యతకు సహాయపడే విధంగా కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలపై బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు. అందు కోసం ఈ కార్యక్రమం ప్రజలకు స్ఫూర్తినిచ్చే విధం గా ఉండాలన్నారు. ప్రకృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, అందుకు తమ బాధ్యతను గుర్తించుకోవాలన్నారు.

అందుకోసం తమ జైలు తరఫున బాధ్యతగా భావించి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ జైలర్ వెంకటరెడ్డి, చింత వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది గిరిబాబు, సైదులు, నాగరాజు, రవి, శ్రావణ్, రాంబాబు పాల్గొన్నారు.



బంజరు భూమిలో విత్తనబంతులు విసురుతున్న పోలీసు సిబ్బంది

నేడు భువనగిరికి మందకృష్ణ మాదిగ రాక

భువనగిరి గంజ్, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈనెల 22వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాకు వస్తున్నారని సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ తెలిపారు. ఆగస్టు 23వ తేదీన హైదారాబాద్‌లో దివ్యాంగులు, చేయూత, పింఛన్‌దారుల మహాగర్జన విజయవంతం కోసం భువనగిరిలో మంగళవారం నిర్వహించనున్న సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడతారని తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, పింఛన్‌దారులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

రైళ్ల రాకపోకల వివరాలు

మిర్యాలగూడ మీదుగా.. గుంటూరు, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం వైపునకు..

నెం	ట్రైన్ నెం	రైలు పేరు	వచ్చేది	పోయేది	వారం
1.	07609	పూర్ణ- తిరుపతి స్పెషల్	00-13	00-15	గురువారం
2	17232	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్	01-29	01-30	ఆది/మంగళ
3	17222	లోకమాన్యతిలక్-విశాఖ ఎక్స్‌ప్రెస్	04-14	04-15	సోమ/శుక్ర
4	12806	జన్మభూమి సూపర్‌ఫాస్ట్	08-57	08-58	డైలీ
5	12756	భావ్‌నగర్ సూపర్‌ఫాస్ట్	09:30	09:31	ఆదివారం
6	07791	కాచిగూడ-నడికుడి	11:55	11:57	ఆదివారం మినహా
7	07046	సికింద్రాబాద్-డిబ్రూఘర్ స్పెషల్	13:05	13:06	సోమవారం
8	07638	శ్రీనగర్ - తిరుపతి	13:06	13:07	మంగళవారం
9	07699	నాగర్‌సోల్-బెజవాడ	13:10	13:11	ఆదివారం
10	17230	శబరి ఎక్స్‌ప్రెస్	14:22	14:23	డైలీ
11	17645	రేపల్లె ఎక్స్‌ప్రెస్	14:46	14:47	డైలీ
12	12704	ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్	17:54	17:55	డైలీ
13	12748	పల్నాడు ఎక్స్‌ప్రెస్	18:00	18:01	డైలీ
14	17016	విశాఖ ఎక్స్‌ప్రెస్	18:44	18:45	డైలీ
15	12604	చెన్నై సూపర్‌ఫాస్ట్	19:14	19:15	డైలీ
16	12734	నారాయణాద్రి సూపర్‌ఫాస్ట్	20:04	20:05	డైలీ
17	07446	లింగంపల్లి- కాకినాడ స్పెషల్	20:54	20:55	మంగళ, గురు, శని
18	08580	సికింద్రాబాద్ - విశాఖ స్పెషల్	21:30	21:32	గురువారం
19	07509	హైదరాబాద్ - తిరుపతి స్పెషల్	22:02	22:03	గురువారం
20	07435	నాగర్‌కోల్ వీక్లి స్పెషల్	22:20	22:22	శుక్రవారం
21	07189	హెచ్‌సాహిబ్- ఈరోడ్ స్పెషల్	23:07	23:09	శుక్రవారం
22	08586	మహబూబ్‌నగర్-విశాఖపట్నం	23:10	23:12	బుధవారం
23	07165	హైదరాబాద్ - కటక్ స్పెషల్	23:10	23:12	గురువారం
24	67775	డెమో	23:40	---	డైలీ
25	07191	కాచిగూడ మధురై స్పెషల్	23:15	23:17	సోమవారం
26	07695	సికింద్రాబాద్-రామంతపురం స్పెషల్	23:20	23:21	బుధవారం
27	67777	డెమో	---	23:45	డైలీ

మిర్యాలగూడ మీదుగా.. నల్లగొండ, హైద్రాబాద్, సికింద్రాబాద్ వైపునకు..

నెం.	ట్రైన్ నెం	రైలు పేరు	వచ్చేది	పోయేది	వారం
1	07610	తిరుపతి- పూర్ణ స్పెషల్	01-20	01-21	బుధవారం
2	12603	చెన్నై సూపర్‌ఫాస్ట్	01:39	01:40	డైలీ
3	07192	మధురై- కాచిగూడ ఎక్స్‌ప్రెస్	01:45	01:47	గురువారం
4	07436	నాగర్‌సోల్ - కాచిగూడ వీక్లీ స్పెషల్	02:00	02:02	శుక్రవారం
5	12733	నారాయణాద్రి సూపర్‌ఫాస్ట్	02:43	02:45	డైలీ
6	08585	విశాఖ-మహబూబ్‌నగర్	02:45	02:47	బుధవారం
7	07632	నాగర్‌సోల్-హైదరాబాద్	02:45	02:47	సోమవారం
8	17015	విశాఖ ఎక్స్‌ప్రెస్	03:29	03:30	డైలీ
9	07445	కాకినాడ పోర్ట్-లింగంపల్లి ఎక్స్	03:39	03:40	మంగళ/గురు/శని
10	07510	తిరుపతి- హైదరాబాద్‌స్పెషల్	03:55	03:56	శనివారం
11	67778	డెమో	05:30	---	డైలీ
12	67776	డెమో	----	05:35	డైలీ
13	08579	విశాఖ-సికింద్రాబాద్	05:44	05:45	గురువారం
14	12703	ఫలక్‌నామా సూపర్‌ఫాస్ట్	06:51	06:52	డైలీ
15	07696	రామంతపురం-సికింద్రాబాద్	07:04	07:05	శనివారం
16	12747	పల్నాడు సూపర్‌ఫాస్ట్	07:40	07:41	డైలీ
17	17229	శబరి ఎక్స్‌ప్రెస్	08:32	08:33	డైలీ
18	17646	రేపల్లె ఎక్స్‌ప్రెస్	11:05	11:06	డైలీ
19	07047	డిబ్రూఘర్-సికింద్రాబాద్‌స్పెషల్	11:20	11:22	శనివారం
20	12755	భావ్‌నగర్ ఎక్స్‌ప్రెస్	11:32	11:33	గురువారం
21	12805	జన్మభూమి సూపర్‌ఫాస్ట్	15:10	15:11	డైలీ
22	17221	లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్	15:29	15:30	బుధ/శని
23	07166	కటక్- హైద్రాబాద్	15:30	15:32	గురువారం
24	07792	డెమో	16:50	16:52	ఆదివారం మినహా
25	17231	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్	16:59	17:00	శుక్ర/ఆది
26	07190	ఈరోడ్- నిడదవోలు	18:48	18:49	ఆదివారం
27	07698	బెజవాడ-నాగర్‌సోల్	19:24	19:25	శుక్రవారం

-(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడటౌన్)

షరతులు లేకుండా 'నేతన్న భరోసా' అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

ఆత్మకూరు(ఎం), జూలై 21 (ఆంధ్రజ్యోతి): జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుడికీ ఎలాంటి షరతులు లేకుండా అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి నేతన్న భరోసా పథకాన్ని వర్తింప జేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో వ్యవసాయం తరువాత అత్యంత ప్రాధాన్యం కలిగిన చేనేత పరిశ్రమను పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతోందని విమర్శించారు. చేనేత కార్మికుల సమస్యలను వెం టనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు రచ్చ గోవర్ధన్, వంగరి బుచ్చిరాములు, రమేష్, నర్సింహ, శ్రీనివాస్ ఉన్నారు.

శివకేశవులకు విశేష పూజలు

లక్ష్మీనారసింహుడికి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట, జూలై 21 (ఆంధ్య జ్యోతి) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో సోమవారం శివ కేశవులకు విశేష పూజలు కొనసాగాయి. వైష్ణవ సంప్రదాయంగా ఏకాదశిని పురస్కరించుకుని ప్రధానాలయంలో లక్ష్మీనారసింహులకు లక్ష పుష్పార్చన, శివాలయంలోని శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి శైవాగమశాస్త్ర రీతిలో పూజలు జరిగాయి. విష్వక్సేనుడికి తొలి పూజలు చేపట్టి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం వేళ అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు ఆగమశాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయంలోని ముఖమండపంలో స్ఫటిక మూర్తులను అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. శివపార్వతుల ఉత్సమూర్తులను తిరువీధుల్లో ఊరేగించారు.

●మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో శివకేశవుల ఆలయాల్లో హరిహరులకు విశేష అర్చనలు జరిగాయి. ఉదయం శ్రీస్వామికి పంచసూక్త విధానంగా అభిషేకాలు చేపట్టాక ఆరె పత్రితో అష్టోత్తర నామార్చనలు, ఆర్జిత సేవలు నిర్వహించారు. యాగ మండపంలో సుదర్శన సహిత హోమాధికారులు పూర్ణయ్యాక క్షేత్రపాలకుడు క్షేత్రపాలకుడు వాయునందనునికి సహస్ర నాగవల్లీ దళార్చన, వడమాల సమర్పణలు, గావించారు. సోమవారం మహాక్షేత్రంలో భక్తుల ఆధ్వర్యంలో నిత్యకల్యాణం శాస్త్రోక్తంగా జరిపించి, దివ్యమూర్తులను ఆలయ ప్రదక్షిణం చేయించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెన్నూరిమట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్, వేదపండితులు, అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



నృసింహుడికి హారతి ఇస్తున్న అర్చకుడు



శివాలయంలో హారతి నివేదిస్తున్న అర్చకులు

ప్రమాదం జరిగితే కానీ స్పందించరా..?



రెడ్డివాడలోని రెండంతస్తుల పురాతన భవనం

భవనం నుంచి జారిపడిన పై కప్పు సున్నం తదితర వ్యర్థాలు

● *శిథిల భవనాల తొలగింపులో నిర్లక్ష్యం*

భువనగిరి టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన ముఖ్య జాగ్రత్తల్లో ఒకటి శిథిల భవనాల గుర్తింపు, తొలగింపు, భవనాలను పూర్తిగా తొలగించకపోయినప్పటికీ ప్రమాదాలకు ఆస్కారంగా ఉండే భవన భాగాలనైనా పాక్షికంగా తొలగించాల్సి ఉంటుంది. ఈ మేరకు వర్షాకాలానికి ముందే అనగా వేసవి చివరలో శిథిల భవనాలను గుర్తించి చర్యలు చేపట్టాల్సిన బాధ్యత మున్సిపాలిటీలది. ఈ మేరకు భువనగిరి పట్టణ పరిధిలో ప్రతి ఏటా ఈ తంతును రికార్డుల ప్రకారం నిర్వహిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. ఇందుకు పట్టణ వ్యాప్తంగా పదుల సంఖ్యలో ఉన్న శిథిల భవనాలే ఉదాహరణ అని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు ఇవ్వడం, తాత్కాలిక చర్యలు చేపట్టి హడావుడి చేయడం మినహా మునిసిపాలిటీ వాస్తవ పరిస్థితులను విస్మరిస్తూ ప్రమాద అవకాశాలను సజీవంగా ఉంచుతోందని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. మునిసిపల్ యంత్రాంగం పట్టించుకోకపోవడంతో వరుసగా కురుస్తున్న వర్షాలతో శిథిల భవనాలు నేలమట్టమై పెను ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే శిథిల భవనాల తొలగింపు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ జి.రామలింగం పేర్కొన్నారు.



భువనగిరి సమ్మాద్‌చౌరస్తాలో ప్రమాదకరంగా ఉన్న రెండంతస్తుల శిథిల భవనం



శిథిల భవనానికి మే 24న అంటించిన నోటీస్

ఆర్థికసాయం అందజేత...

కేతేపల్లి, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడివాడ గ్రామంలో ఓ పేద కుటుంబానికి చైతన్య యువజనసంఘం సభ్యులు ఆర్థికంగా చేయూతనందించారు. గ్రామానికి చెందిన కత్రోజు సక్కుబాయి కుమారుడు ఇటీవల చనిపోయాడు. పేదరికంలో ఉన్న సక్కుబాయి కుటుంబానికి సంఘం సభ్యులు సోమవారం విరాళాలు సేకరించి రూ.15వేల నగదు, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు భూపతి వీరబాబు, ఆర్.అంజయ్య, నాగయ్య, శ్రీను, జగన్నాథం పాల్గొన్నారు.

కురంపల్లి అభివృద్ధికి నిధులు కేటాయించాలి

కనగల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కురంపల్లి గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని మాజీ సర్పంచ్ ఒర్సు పెంటయ్య మంత్రి కోమటిరెడ్డిని కోరారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో సోమవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కురంపల్లిలో నెలకొన్న సమస్యలను మంత్రికి వివరించారు. చెరువుకు గైడ్‌వాల్స్‌ను ఏర్పాటు చేయించాలని, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పెంటయ్య తెలిపారు.

తప్పిన సాగునీటి ఇక్కట్లు

- కాల్వ తవ్వకానికి రైతు సుభాష్‌రెడ్డి అంగీకారం
- పర్రెకుంటకు, ముత్యాలమ్మ చెరువుకు అందనున్న కృష్ణాజలాలు
- సాగు చేసిన పత్తి, వరి పంటపై రైతుల్లో వికసిస్తున్న ఆశలు



సుభాష్‌రెడ్డి వ్యవసాయ భూమిలో తవ్విన కాల్వ



నీరు లేక ఎండిపోయిన పర్రెకుంట చెరువు (ఫైల్)

నార్కట్‌పల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రైతన్నల బాధను తోటి రైతే పంచుకున్నాడు. సాగు నీటి కోసం పరితపిస్తున్న సాటి అన్నదాతల ఆర్తిని గుర్తించాడు. ఎవుసం కోసం ఎద్దే కాదు.. రైతూ ఏడవకూడదని సంకల్పించాడు. చెరువులోకి నీరు చేరేలా తన భూమిలో నుంచి మైనర్ కాల్వ తవ్వడానికి ఒప్పుకుని పెద్ద మనసు చాటుకున్నాడు. దీంతో సుమారు 3 వేల ఎకరాలకు సాగునీరందే నీటి తరలింపునకు మార్గం సుగమమైంది. కాల్వ తవ్వకం పూర్తికావస్తుండగా ఇక పారాల్సింది కృష్ణా జలాలే, సాగు నీటిని తరలించేలా కాల్వ తవ్వకానికి ముందుకొచ్చిన రైతు మంచితనానికి తోటి రైతులు అభినందనలు తెలుపుతున్నారు. నార్కట్‌పల్లి మండలంలోని అవురవాణి కరువు పీడిత గ్రామం. బీ.వెల్లెంల ఉదయసముద్రం రిజర్వాయర్ పూర్తయినా గ్రామంలోని చెరువులను నింపాల్సిన కాల్వల తవ్వకం పూర్తి కాలేదు. పైగా వర్షాలు కురవకపోవడంతో చెరువులు ఎండిపోయాయి. దీంతో ఉదయసముద్రం ఎడమకాల్వ ద్వారా గ్రామంలోని పర్రెకుంట, ముత్యాలమ్మ చెరువు, అప్పాజిపేట చెరువుకు నీరు చేరవేసేందుకు కాల్వ తవ్వాల్సి ఉంది. కానీ ఇదే గ్రామానికి చెందన కాలం సుభాష్‌రెడ్డితో పాటు అతని సోదరుని భూమి నుంచి తవ్వాల్సి ఉంది. దీంతో గ్రామస్థులందరూ వారిని సంప్రదించారు. నీటి గోసను వారితో పంచుకున్నారు. స్పందించిన సుభాష్‌రెడ్డి తన భూమిలో నుంచి సుమారు 800 మీటర్ల వరకు కాల్వ తవ్వకానికి సరేనన్నాడు. ఇంకేముంది రైతులందరూ చందాలు వేసుకుని 3 మీటర్ల వెడల్పు, 4 మీటర్ల లోతుతో సుమారు రూ.2లక్షల రూపాయల ఖర్చుతో కాల్వను పర్రెకుంట వరకు తవ్వించుకున్నారు. రేపో మాపో కృష్ణాజలాలు ప్రధాన కాల్వ నుంచి పర్రెకుంటకు చేరనుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బోర్లు ఎండిపోయాయి



వానలు పడకపోవడంతో బోరు బావులు ఎండిపోయాయి. వరి పైరుకు నీరందించలేని దుస్థితి. గతేడాదే కొంతమంది రైతులు ట్రాక్టర్ల ద్వారా వరిపైరుకు నీటిని అందించారు. ఈ సారీ అదే పరిస్థితి ఎదురైనా కాలం సుభాష్‌రెడ్డి ఓ రైతుగా గ్రామానికి చెందిన బాధలను అర్థం చేసుకున్నాడు. కాల్వ తవ్వకానికి ఏ మాత్రం వెనుకాడలేదు. చందాలు వేసుకుని కాల్వ తవ్వించాం. సుభాష్‌రెడ్డికి గ్రామ రైతుల తరఫున కృతజ్ఞతలు.

- కల్లూరి కంఠ్లం, రైతు, అవురవాణి

రైతుగా గోస చూడలేక



అవురవాణి అంటేనే అసలే కరువు ప్రాంతం. వర్షాధారం తక్కువే. బోర్ల మీద ఆధారపడి వ్యవసాయం చేయడమే. ఈ పర్యాయం కూడా వానలు లేవు. బీ.వెల్లెంల రిజర్వాయర్ నుంచి రైతులు తమ గ్రామాలకు మైనర్ కాల్వలను తవ్వి తీసుకెళ్తున్నారు. మా గ్రామానికి చెందిన రైతులు కూడా ఇదే ఆలోచన చేశారు. నా భూమి లో సుమారు 800 మీటర్ల నిడివిలో కాల్వ తవ్వాల్సి ఉంది. రైతుగా సాటి రైతు కష్టాలను తెలిసి ఒక్క మాటతోనే సరేనన్నాను.

- కాలం సుభాష్‌రెడ్డి, అవురవాణి

గోపలాయపల్లిలో వైభవంగా సుదర్శన హోమం



సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు

నార్కట్‌పల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హరిహర క్షేత్రంగా ప్రాశస్త్యం పొందిన గోపలాయపల్లి వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం సుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ యజ్ఞశాల వద్ద నిర్వహించిన హోమకుండలి వద్ద పలువురు దంపతులు కూర్చుని యజ్ఞదేవుని పూజల్లో పాల్గొన్నారు. యాజ్ఞికుల వేదమంత్రాల మధ్య ఉత్సవం వేడుకగా జరిగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు వన మహోత్సవంలో భాగంగా గోపలాయపల్లి గుట్టపై మొక్కలు నాటారు. దేవతార్చనకు వినియోగించే మొక్కలతో పాటు భక్తులకు నీడనిచ్చే సుమారు 25 మొక్కలు నాటారు. కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఈవో చిట్టెడి వెంకట్‌రెడ్డి, సిబ్బంది వేణు, నాగరాజు, వేదపండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాల్వలో పూడికతీత



ఎక్స్‌కవేటర్‌తో పూడిక తీయడాన్ని పరిశీలిస్తున్న నాయకులు

కట్టంగూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అయిటిపాముల గ్రామంలోని చౌడమ్మకుంటకు వచ్చే కాల్వలో మట్టి కూరుకుపోవడంతో కుంటలోకి నీరు రావడం లేదు. దీంతో గ్రామానికి చెందిన కొంతమంది రైతులు ఈ విషయాన్ని మాజీ సర్పంచ్ జెజవాడ సైదులు, ఉపసర్పంచ్ ముత్యాల లింగయ్యకు వివరించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో తమవంతు సహాయంగా ఎస్ఎల్‌బీసీ లెఫ్ట్ కెనాల్ నుంచి చౌడమ్మకుంట వరకు ఎక్స్‌కవేటర్ సాయంతో కాల్వ పూడిక తీశారు. దీంతో కుంటలోకి నీరు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దోమాట శ్రీను, సోమగాని మల్లేష్, సోమగాని సైదులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

శాలిగౌరారం, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆకారం గ్రామంలో ఇటీవల ఒర్సు సైదులు పాటు కాటుకు గురై మృతి చెందాడు. మృతుడు సైదులుతో కలిసి చదువుకున్న 2005-06 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు కలిసి రూ.25వేలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు.

వైద్య చికిత్స చేయించిన మాజీ ఎంపీటీసీ

మర్రిగూడ, జూలై 21(ఆంధ్రజ్యోతి): మర్రిగూడ మండలంలోని మేటీచందాపురం గ్రామానికి చెందిన మండారి యాదయ్య నాలుగేళ్లుగా హెర్నియా హైడ్రోసెల్‌తో సమస్యతో మంచానికే పరిమితమయ్యాడు. ఆపరేషన్ చేయించుకోవడానికి నగదు లేక ఇంటికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న మేటీ చందాపురం (నామపురం) మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్ ఆయనకు రూ.50 వేల ఆర్థికసాయం చేసి ఆపరేషన్ చేయించారు. దీంతో యాదయ్య మాట్లాడుతూ జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

వర్షం..హర్షం

- పత్తికి ఊపిరిపోసిన చిరుజల్లులు
- ఆనందంలో రైతులు



మర్రిగూడలో పత్తి సాగులో కలుపుతీస్తున్న కూలీలు

కేతేపల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండు రోజులుగా చిరుజల్లులు కురుస్తున్నాయి. ఈ ఏడాది జూన్ నెలారంభంలో కురిసిన వర్షాలకు రైతులు పత్తి పంటను సాగు చేశారు. పత్తి పంట ఎదుగుదల దశలో వరుణుడు ముఖం చాటేయడంతో గత 20 రోజులకుపైగా వర్షం లేకుండా పోయింది. తీవ్రవర్షాభావ పరిస్థితుల్లో నల్లరేగడి నెలల్లో కాస్త బాగానే ఉన్నా ఎర్ర భూముల్లో పత్తి పంట వాడిపోయి ఎదుగుదల లేకుండా గిడసబారి పోయింది. ఈ క్రమంలో ఆది, సోమవారాల్లో ఆకాశం మబ్బులు కమ్మి ఉండటంతో భారీ వర్షం కురుస్తుందని భావించారు. ఆకాశంలో మబ్బులు చూసిన కొందరు రైతులు వర్షం వస్తుందన్న ఆశతో వేలాది రూపాయలు వెచ్చించి పత్తి పంటకు ఎరువులు వేశారు. రెండు రోజులుగా చిరుజల్లులు కురుస్తున్నాయి. వర్షాభావంతో ఎండిపోయే దశలో ఉన్న పత్తికి చిరుజల్లులు ప్రాణం పోశాయని భారీ వర్షాలు కురవకుంటే పత్తి పంటపై ఆశలు వదులుకోవాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేతేపల్లి మండలంలో దాదాపు 2300ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. జూన్ నెలలో 92.1మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా 68.6మి.మీ. వర్షం కురిసింది. దీంతో జూన్‌లో 23.5మి.మీ. లోటు వర్షపాతం నమోదయ్యింది. జూలైలో 164 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 24.15మి.మీ. వర్షం మాత్ర మే కురిసింది. దీంతో వాడుతున్న పత్తి పంటకు రెండు రోజులుగా కురుస్తున్న చి రుజల్లులు ఊపిరి పోసినట్లయింది. భారీ వర్షం వస్తే పంటకు ఇబ్బంది ఉండదని పలువురు పత్తి రైతులు పేర్కొంటున్నారు.

పత్తి చేనులో కలుపుతీస్తున్న కూలీలు

మర్రిగూడ: వర్షాలు కురియకపోవడంతో పత్తి చేలల్లో కలుపు మొక్కలు విపరీతంగా పెరిగాయి. ఇటీవల కురిసిన వర్షానికి పత్తి పంట తడిసింది. దీంతో ఏపుగా ఎదిగిన కలుపు మొక్కలను తీయించే పనుల్లో నిమగ్నమయ్యారు. ఎదిగిన పత్తి పంటకు ఎరువులు వేద్దామంటే వర్షాలు సమయానికి కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. వరుణ దేవుడు కరుణించడంతో కురిసిన భారీ వర్షానికి పత్తి పంటలో ఏపుగా ఎదిగిన కలుపు మొక్కలను రైతులు కూలీలతో తొలగిస్తున్నారు. ఇప్పటికే పత్తి సాగు చేసేందుకు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే కలుపు మొక్కలు తొలగించేందుకు కూలీలు రోజుకు రూ. 500 నుంచి 600 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుపు మొక్కలను తొలగించి పత్తి పంటను కాపాడుకోవడానికి రైతులు ఎరువులు చల్లే పనుల్లో నిమగ్నమయ్యారు.

నిర్వాసితులకు వెంటనే పునరావాసం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు నాగార్జున

మర్రిగూడ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): శివన్నగూడ, కిష్టరాయనిపల్లి ప్రాజెక్టులకు సంబంధించిన భూ నిర్వాసితులకు ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న చర్లగూడెం, కిష్టరాయనిపల్లి రిజర్వాయర్‌లో ముంపునకు గురైన బాధిత భూ నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహారం, పునరావాసం పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. వెంటనే వారికి నష్టపరిహారం అందజేసి పనులు పూర్తి చేయాలని సూచించారు. రాజకీయ చైతన్యంతోనే ప్రజా సమస్యలు పరిష్కారానికి అవకాశం ఉంటుందని, మర్రిగూడ మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన మునుగోడు నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలు శిక్షణ తరగతులకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఎరుపుల యాదయ్య, రామాలింగాచారి, లక్ష్మి, రాఘవేందర్ పాల్గొన్నారు.

అచ్యుతానందన్ పోరాటాలు చిరస్మరణీయం

నల్లగొండరూరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం వ్యవస్థాపక సభ్యుడు వీఎస్ అచ్యుతానందన్‌ను పోరాటాలు చిరస్మరణీయమని, నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో సోమవారం అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1964లో సీపీఎంను స్థాపించిన సభ్యుల్లో ఆయన ఒకరని పేర్కొన్నారు. తుది శ్వాస విడిచే వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పేద, మధ్యతరగతి కార్మిక రైతు ఉద్యమాల్లో పని చేసినట్లు తెలిపారు. సమసమాజ నిర్మాణ స్థాపన కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కేరళ ముఖ్యమంత్రిగా ఎన్నో సంస్కరణలు చేసినట్లు పేర్కొన్నారు. వేలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని, ఉచిత విద్య, వైద్యం అందరికీ అందే విధంగా ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండా శ్రీశైలం, ప్రభావతి, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, గంజి మురళీధర్, మహమ్మద్ సలీం, నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, రవీందర్, వెంకన్న, కుంభం కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

మరమ్మతులు లేనట్టేనా?

(5వ పేజీ తరువాయి)

నీటిని విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. నీటి విడుదల కారణంగా రిటైనింగ్ వాల్ మరమ్మతుల పనులు చేయడం కష్టమేనని అధికారులు భావిస్తున్నారు. రిటైనింగ్ వాల్ కూలిపోయిన చోట నీటి ఉధృతి కారణంగా కట్ట మరింత దెబ్బతినే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. మరమ్మతుల పనులు సకాలంలో చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తున్నారు. వారం రోజుల్లో మరమ్మతుల పనులు మొదలు పెడతామని నెల రోజుల క్రితమే ఎన్నెస్పీ అధికారులు ప్రకటించారు. కానీ టెండర్ పేరిట పనులు మొదటు పెట్టలేకపోయారు. ఈలోగా పుణ్యకాలం కాస్త గడిచిపోయి కాల్వలకు నీళ్లు రావడం జరిగింది. దీంతో పనులు ఎప్పుడు మొదలు పెట్టేది తెలియడం లేదు. ఒకవైపు కాల్వలకు నీటి విడుదలతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నా, మేజర్‌కు మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేజర్ ద్వారా ఐదు మండలాల్లో 25 వేల పైచిలుకు ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. కాల్వకు డిజైన్ డిశ్చార్జి మేరకు 410 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

టెండర్ ఖరారు కాక ఆలస్యమైన మరమ్మతులు

మేజర్ మొదట్లో రిటైనింగ్ వాల్ కూలిపోవడంతో మరమ్మతుల కోసం మూడు సార్లు టెండర్లు పిలిచాం. సకాలంలో ఖరారు కాకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయి. ప్రస్తుతం టెండర్ ఖరారు కావడంతో పనులు ప్రారంభించాలని భావించినా నీటి విడుదల కారణంగా మొదలు కాలేదు. అవకాశం ఉంటే పనులు మొదటుపెట్టడం జరుగుతుంది. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- కంటిపూడి అశోక్, ఏఈ, ఎన్నెస్పీ

పత్తికి ..ఊపిరి

(5వ పేజీ తరువాయి)

వానాకాలం పంటల సాగుకు అధికారులు ఈ నెల 18 నుంచి నీటి విడుదలను ప్రారంభించారు. ఈ క్రమంలో ఈ ఏడాది మూసీ ప్రాజెక్టు నిండటం కష్టమేనన్న అభిప్రాయం నెలకొంది. ఈ నేపథ్యంలో రెండు, మూడు రోజులుగా హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరద నీరంతా దిగువన గల మూసీ ప్రాజెక్టుకు రావడం ప్రారంభమైంది. దీంతో ఆదివారం రాత్రి ఇన్‌ఫ్లో 2442 క్యూసెక్కులుగా నమోదైంది. ఇన్‌ఫ్లో పెరగడంతో ఇటీవలి వరకూ 641.38 అడుగులు (3.54టీఎంసీలు)గా ఉన్న మూసీ ప్రాజెక్టు నీటిమట్టం దాదాపు అడుగున్నర పెరిగి 643 అడుగులుగా నమోదైంది. వర్షాల ప్రభావంతో మరో రెండు రోజులు ఇలాగే ఇన్‌ఫ్లో ఇలాగే కొనసాగితే మూసీ ప్రాజెక్టు 645 అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుంది. ఇదిలా ఉంటే ప్రాజెక్టు కుడికాల్వకు 257.89క్యూసెక్కులు, ఎడమ కాల్వ 281.34 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 59.72 క్యూసెక్కులు ఆవిరిరూపంలో, 11.15 క్యూసెక్కుల నీరు లీకేజీ, సీపేజీ రూపంలో వెళుతుంది. అలాగే కుడి, ఎడమ కాల్వలపై అక్రమంగా ఏర్పాటు చేసిన పంపుసెట్ల ద్వారా దాదాపు 100 క్యూసెక్కుల నీరు ఆయకట్టేతర ప్రాంతాలకు తరలుతుంది.

ఘనంగా మల్లికార్జునఖర్గే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

నల్లగొండటౌన్, జూలై 21(ఆంధ్రజోతి): అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున్ ఖర్గే పుట్టినరోజు వేడుకలను సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏఐసీసీ సెక్రటరీ, జిల్లా ఇన్‌చార్జి సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం మల్లికార్జున్‌ఖర్గే చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జడ్పీటీసీలు వంగూరి లక్ష్మయ్య, పాశం రాంరెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మనిమద్ది సుమన్, గడ్డం అనూప్‌రెడ్డి, కూసుకుంట్ల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నంరాజు, కత్తుల కోటి, పాదం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోరింటాకు మహోత్సవం



గోరింటాకు మహోత్సవంలో పాల్గొన్న మహిళలు

నల్లగొండటౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల చైతన్యపురి కాలనీలోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆషాడమాసం గోరింటాకు మహోత్సవాన్ని మహిళలు వైభవంగా నిర్వహించారు. సామూహికంగా చెట్ల నుంచి గోరింటాకును తీసుకువచ్చి, గౌరీదేవి ముందు ఉంచి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోరింటాకు నూరి, చేతులపై రకరకాల డిజైన్లలో పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలందరూ గోరింటాకు పెట్టుకోవడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడి బసవ మ్మ, జాల రమాదేవి, అనంత వేణు, చిట్టమల్ల రాధిక, చొల్లేటి స్వాతి, నిఖిత, సువర్ణ, కావ్య, విజయ, రాణీ, ప్రభావతి, హేమలత, బీజేపీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజుయాదవ్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జాల యాదయ్య, నాయకులు దశరథ, మామిడి ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండరూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): నిర్లక్ష్యంగా చెట్లను నరకడం వల్లే బాలుడు తీవ్రంగా గాయపడ్డారని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని అన్నారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు కుమారుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు భార్య, కుమారుడితో కలిసి తన వ్యవసాయ పొలం నుంచి వస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు వారిని గమనించకుండా చెట్ల కొమ్మను నరకడంతో చెట్ల కొమ్మలతో ఆపటు విద్యుత్ స్తంభం విరిగిపడింది. వెంకటేశ్వర్లు, ఆయన భార్యకు స్వల్పగాయాలయ్యాయి. కుమారుడి తలకు బలమైన గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన నాటి నుంచి విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గాయపడిన వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ఆయన హెచ్చరించారు.

అనంతరం వైద్యులతో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ ఎంపీపీ నారబోయిన బిక్షం, మాజీ సర్పంచ్ రాము, బీరం గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గాయపడిన బాలుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

రక్తదానంతో ప్రాణదానం



మాదారంలో రక్తదానం చేస్తున్న యువకులు

శాలిగౌరారం, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చని బీమా ఫౌండేషన్ ప్రతినిధులు ఉంద్రాతి రవి, గంట సతీష్ తెలిపారు. మండలంలోని మాదారం (కలాన్) గ్రామంలో సోమవారం బీమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి బారిన పడిన చిన్నారులకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 41 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా బాధితుల చిన్నారులకు రక్తదనాం చేయడం ద్వారా వారి ముఖంలో చిరునవ్వులు చూసిన వాళ్లమవుతామని అన్నారు. ఒక రక్తపు బొట్టు ఒక చిన్నారి ప్రాణాన్ని నిలబెడుతుందని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా మనిషి శరీరం ఉత్తేజంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోనేటి నరసింహ, నిమ్మల భరత్, తీగల రవీందర్, నోముల ఎల్లయ్య, తోటకూరి పరశురాము, ఉంద్రాతి శేఖర్, మానుపాటి వెంకట్, తీగల గోపి, సుల్తాన్ వెంకన్న, నరేష్, సిద్దు, సైదులు, శంకర్, ఆంజనేయులు, రవి, శేఖర్, శంకర్ పాల్గొన్నారు.


కట్టంగూరు హైస్కూల్‌కు వితరణ



కట్టంగూరు హైస్కూల్‌కు విరాళాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కట్టంగూరు, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌కు చెందిన పూర్వ ప్రధానోపాధ్యాయుడు, 1990-94 బ్యాచ్ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలపై మమకారంతో రూ.30 వేలు అందజేసి తమ వితరణను చాటుకున్నారు. ఎంఈవో అంబటి అంజయ్య తమ పాఠశాలలో విద్యార్థుల కోసం డిజిటల్ టీవీ అవసరం ఉందని కోరడంతో వెంటనే స్పందించిన పూర్వ విద్యార్థి మారోజు వీరభోజచారి రూ.10వేలు, మరో విద్యార్థి గుండాల రాంబాబు రూ.10 వేలు అందజేశారు. అదేవిధంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు డోకూరి శ్రీనివాస్ రెడ్డి రూ.10వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారికి ప్రస్తుత హెచ్ఎం, ఎంఈవో అంబటి అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.


ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 29.0
కనిష్ఠం 22.0
ANDHRAJYOTHY



ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	568.30 (252.3094)	67.551	4618
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.15 (3.73)	2442.69	610.10
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	153.640 (18.8258)	8694	400

ప్రాజెక్టుల నీటిమట్టం

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.240



సాగులో ఉన్న పత్తి

పత్తికి.. ఊపిరి

పత్తి చేలు వాడుతున్న దశలో సోమవారం కురిసిన వర్షంతో ఊపిరి పోసింది. జిల్లావ్యాప్తంగా జూన్‌లో వర్షాలు కనుమరుగు కాగా, జూలై మొదటివారంలో కురిసిన మోస్తారు వర్షాలతో విత్తనాలు వేయగా తాజాగా కురుస్తున్న వర్షాలతో పత్తి పంటలకు జీవం పోసినట్లయింది. రైతులు మెట్ట పంటలపై ఆశలు వదులుకున్న సమయంలో కురిసిన వర్షాల కారణంగా కొంతమేర కు పంటలు గట్టెక్కాయని చెప్పవచ్చు. కొన్ని చోట్ల ముసురుతో కూడిన వానలు, మరికొన్ని చోట్ల మోస్తారు, ఇంకా కొన్నిచోట్ల భారీ వర్షాలు పడ్డాయి.

- జిల్లాలోని పలుచోట్ల కురిసిన వానలు
- కొన్ని చోట్ల ముసురు, మరికొన్ని చోట్ల మోస్తరు, ఇంకొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం
- కాస్త ఊరట చెందిన రైతాంగం
- అడవిదేవులపల్లిలో 10.68 సెం.మీ.ల వర్షం

నల్లగొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సోమవారం సాయంత్రం పలు చోట్ల ముసురుతో పాటు మోస్తారు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. అడవిదేవులపల్లిలో సాయంత్రం నుంచి రాత్రి 7గంటల వరకు 10.68 సెం.మీ. అత్యధిక వర్షపాతం నమోదైంది. గుర్రంపోడులో 86.0 మి.మీలు, అనుములలో 65.3 మి.మీలు, పెద్దవూరలో 67.5 మి.మీల అధిక వర్షం పడింది. ఇకపోతే నార్కట్‌పల్లిలో 52.3 మి.మీలు, నిడమనూరులో 54.8మి.మీలు, గుడిపల్లిలో 63.5మి.మీలు, కొండమల్లేపల్లిలో 51.8 మి.మీలు, దేవరకొండలో 37.0మి.మీలు, త్రిపురారంలో 26.0మి.మీలు, తిప్పర్తిలో 24.0 మి.మీలు, కట్టంగూరులో 23.3,నకిరేకల్‌లో 22.3 మి.మీలు, పీఏపల్లిలో 34.5 మిమీలు, కనగల్‌లో 21.0 మి.మీలు, శాలిగౌరారంలో 18.5 మి.మీలు, తిరుమలగిరిసాగర్‌లో 15.8 మి.మీల వర్షం కురిసింది. ఇకపోతే జిల్లాలో ఆదివారం నుంచి సోమవారం ఉదయం 8.30 గంటల వరకు 10 మి.మీల వర్షపాతం సగటున నమోదైంది. చిట్యాలలో 62.9.మి.మీలు, గుండ్లపల్లిలో 31.5 మి.మీలు, చందంపేటలో 56.8మి.మీల వర్షం పడింది. వర్షాలు కురుస్తుండటంతో మళ్లీ యూరియా అవసరాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా పత్తి చేలు మొలక దశలో ఉండి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న సమయంలో యూరియా అవసరం పెరగనుంది. ఇకపోతే సమృద్ధిగా వర్షాలు కురిస్తే వరి సేద్యానికి వీలుంటుంది. దుక్కులు దున్ని పెట్టుకున్న రైతులకు బోరు బావుల్లో నీళ్ల లేకపోవడంతో పొలాలు తడవడం లేదు. మెట్ట ప్రాంతాల్లో రైతులకు ఇది సమస్యగా మారింది. ఇకపోతే ఆలస్యంగా పత్తి విత్తనాలు వేయడం, వర్షాలు కూడా ఆలస్యంగా కురవడం వల్ల దిగుబడి ఏ మేరకు వస్తుందనేది ముస్ముందు తెలిసే అవకాశాలు ఉన్నాయి.

మూసీకి పెరిగిన వరద ...

అడుగున్నర పెరిగిన ప్రాజెక్టు నీటిమట్టం

కేతేపల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రెండు, మూడు రోజులుగా హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు దిగువన గల మూసీ ప్రాజెక్టును ఆదివారం రాత్రి తాకింది. గత వేసవి నుంచి వానాకాలం ప్రారంభం వరకూ హైదరాబాద్ నగర మురుగు నీటితో పాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాలకు నీరు వచ్చి చేరడంతో మూసీ ప్రాజెక్టు వానాకాల సీజన్‌కు ముందే జలకళను సంతరించుకుంది. గత జూన్ 20 తర్వాత మూసీనది ఎగువ పరివాహక ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఎగువ నుంచి వచ్చే ఇన్‌ఫ్లో తగ్గిపోయింది. అప్పటి వరకూ అడపాదడపా వచ్చే ఇన్‌ఫ్లోతో 641.38 అడుగులకు చేరిన ప్రాజెక్టు నీటిమట్టం అక్కడే నిలిచిపోయింది. మరోవైపు మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వ ఆయకట్టులో ...

- మిగతా 8వ పేజీలో...

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

శాలిగౌరారం, జూలై 21 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని వంగమర్తి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తూ జలకళ సంతరించుకుంది. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు శాలిగౌరారం మండలంలోని నదీ పరివాహక గ్రామాలైన ఉప్పలంచ, మనిమద్దె, గురజాల, తుడిమిడి, చిత్తలూరు, వంగ



మర్తి, ఇటుకులపహాడ్ వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇక్కడి నుంచి మూసీ ప్రాజెక్టులోకి వరద నీరు వెళ్తుంది.

మరమ్మతులు లేనట్టేనా?

- అధ్వానంగా తయారైన 'ముదిమాణిక్యం' మేజర్
- కూలిన రిటైనింగ్ వాల్
- సకాలంలో ఖరారు కాని టెండర్లు
- నీటి విడుదలతో పనులు కష్టమే



కూలిపోయిన మేజర్ రిటైనింగ్ వాల్

నిడమనూరు, జూలై 21(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ఎడమకాల్వకు అనుబంధంగా ఉన్న జిల్లాలోని ప్రధాన మేజర్లలో ఒకటైన నిడమనూరు మండలం ముకుందాపురం వద్ద ఉన్న ముదిమాణిక్యం మేజర్ కాల్వకు ఈ ఏడాది మరమ్మతులు లేనట్లేనని తెలుస్తోంది. మరమ్మతుల పనుల కోసం పిలిచిన టెండర్లు సకాలంలో ఖరారు కాకపోవడంతో పాటు మేజర్‌కు నీటి విడుదల జరుగుతున్నందున పనులు ప్రారంభించే అవకాశం కనిపించడం లేదు. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత యాసంగి సీజన్‌లో తూము ద్వారా కాల్వలకు నీటి విడుదల సమయంలోనే రిటైనింగ్ వాల్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. రిటైనింగ్ వాల్ కూలిపోవడంతో అక్కడ పెద్ద గొయ్యి ఏర్పడింది. దీనికి తోడు కాల్వకు పలుచోట్ల పగుళ్ల ఏర్పడి లైనింగ్ కూడా దెబ్బతిన్నది. కాల్వలకు నీటి విడుదల చేస్తున్నందున ఆ సమయంలో రిటైనింగ్ వాల్ నిర్మించడం వంటి పనులు చేయడం కుదరలేదు. దీంతో నీటి విడుదల నిలిపివేసిన తర్వాత అంటే వేసవిలో మరమ్మతుల పనులు చేసేందుకు ఎన్నెస్పీ అధికారులు రూ.10.10 లక్షలకు టెండర్లు పిలిచారు. కానీ మూడుసార్లు టెండర్లు పిలిచినా పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో సకాలంలో టెండర్ ఖరారు కాలేదు. ఈలోగా వేసవి వెళ్లిపోయి వానాకాలం వచ్చింది. ఎట్టకేలకు నాలుగోసారి టెండర్ ఖరారైంది. త్వరలో రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టాలని అధికారులు భావించారు. కానీ తాగునీటి అవసరాల పేరిట ప్రభుత్వం ఎడమకాల్వకు నీటిని విడుదల చేసింది. ఆయకట్టు ప్రాంతంలో నారుమళ్లను కాపాడేందుకు నీటిని వినియోగించుకోవాలని సూచించింది. నిత్యం ప్రధాన కాల్వకు రెండు వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నందున మేజర్‌కు నీటి విడుదల కొనసాగుతుంది. పైగా వచ్చే నెల మొదట్లో కాల్వలకు పూర్తి స్థాయిలో ..

- మిగతా 8వ పేజీలో...

సాగునీటి విడుదల
సంతోషకరం

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నల్లగొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ, ఏఎమ్మార్పీ ప్రాజెక్టుకు సాగునీరు ఇవ్వడం సంతోషకరమని, నీటిని విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఏడాది జూలై ఆఖరివారంలో సాగునీరు విడుదల చేసేవారని, ఈ ఏడాది శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద రావడం వల్ల 10 రోజులు ముందుగానే నీటి విడుదల చేయడం వల్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావంతో కూడా వర్షాలు ప్రారంభమవడంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రాష్ట్రాల్లో ఇచ్చే ఉచితాలపై నియంత్రణ తీసుకరావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గెలుపే ధ్యేయంగా ఉచితాలను ప్రకటించడం వల్ల రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందన్నారు. ప్రజలు ఉచితాల వల్ల పనులు మానేయడంతో ఇతర రాష్ట్రాల నుంచి 20లక్షల మందికి పైగా తెలంగాణకు వలస వచ్చినట్లు తెలిపారు. ఆఖరి బీహార్ నుంచి వచ్చిన వారే వరినాటు వేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సంస్కృతి పోవాలంటే అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. దేశంలో వ్యవసాయమే ప్రధానమైనదని, సాంకేతిక పరిజ్ఞానం వచ్చినా పనులు చేసే వారు కూడా అవసరమన్నారు. అధికారులు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని, ఒక్కొక్కరి వద్ద రూ.500 నుంచి రూ.600కోట్లు వెలుగు చూస్తున్నాయని ఆదోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాల కోసం అవినీతి చేయడం వల్ల వారి భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉంటుందన్నారు. ఉచిత వాగ్దానాలను ఇకపై చేయవద్దని సూచించారు. ప్రస్తుతం రాజకీయ నేతల వాడుతున్న భాషను ప్రజలు అస్యహించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష, అధికార పక్షం అన్న తేడా లేకుండా వాడుతున్న భాష వల్ల భవిష్యత్తు తరాలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ పదవులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎన్నికల సమయంలో భారీగా వ్యయం చేయకుండా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్నికల కమిషన్, సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దల సభ సభ్యులు హుందాగా ఉండాలని, ఇటీవల ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, కవితల సంఘటన సభ బయటనే జరిగినా తనను బాగా కలచివేసిందన్నారు. బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రం గట్టిగా వ్యతిరేకించిందని, ఆ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతుందన్నారు.

పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, చిత్రంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి

- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే మండల కమిటీలు
- ఏఐసీసీ సెక్రటరీ, జిల్లా ఇన్‌చార్జి సంపత్‌కుమార్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టిగా పనిచేయాలి
- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్

నల్లగొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఏఐసీసీ సెక్రటరీ, జిల్లా ఇన్‌చార్జి సంపత్‌కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్ల కుటుంబ పాలన సాగించి ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలుపుతున్నారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం జోడెడ్లలాగా పనిచేస్తుందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలను వేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గం నుంచి ఇద్దరికి రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్, బోర్డు డైరెక్టర్లుగా సామాజిక సమతుల్యత పాటించి అవకాశం కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. మీ ఊరిలో మీరే రేవంత్‌రెడ్డి, మీరే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు. పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు స్థానికసంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో అందరూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నాయకులు వంగూరి లక్ష్మయ్య, పాశం రాంరెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మనిమద్ది సుమన్, గడ్డం అనుప్‌రెడ్డి, కూసుకుంట్ల రాజిరెడ్డి, ఆలకుంట్ల నాగరత్నంరాజు, వెంకట్‌రెడ్డి, కోటి, సుభాష్‌యాదవ్, శ్రీనివాస్, అరుణాకర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, అశోక్‌సుందర్, అనిల్, యాదగిరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి



సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ సమావేశంలో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

దేవరకొండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దేవరకొండ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిమెంట్ షాపుల యాజమాన్యాలు, కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు సమగ్రచట్టం లేకపోవడంతో లక్షలాదిమంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏఐటీయూసీ సిమెంట్ షాపుల యాజమాన్యంతో జరిగిన చర్చలలో పరస్పర అంగీకారం మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు పెంచినట్లు తెలిపారు. రెండేళ్లకు ఒకసారి జరిగే ఒప్పందంలో భాగంగా గతంలో ఇచ్చే రేట్ల కంటే 16 శాతం అదనంగా హమాలీ రేట్లు పెంచినట్లు తెలిపారు. హమాలీ రేట్లతో పాటు గ్రూపు ఇన్సూరెన్స్, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తీర్మానించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, నాయకులు వెంకట్రాములు, మల్లయ్య, సిమెంట్‌షాపుల యజమానులు మారేపాకల సురేష్‌గౌడ్, కుంచకూరి ఆనంద్, బాలస్వామి, రవికుమార్, హమాలీ యూనియన్ అధ్యక్షుడు నీల వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న వీరేపల్లి వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, జూలై 21(ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌లో వ్యవసాయ పనులు ప్రారంభమైనందున రైతులకు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులు, యూరియాను అందుబాటులో ఉంచాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం సీజన్ కొనసాగుతున్నందున రైతులు నారుమడులు పెంచుకుని నాటువేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సాగుకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రప్రభుత్వం ఎరువుల సబ్సిడీలను పెంచాలని కోరారు. కార్యక్రమంలో మండల రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు, వెంకన్న,వస్కుల సూర్యం, బిక్షం, సాయన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

బాధితులకు సత్వరన్యాయం
జరిగేలా చూడాలి

ఎస్పీ శరత్‌చంద్రపవార్



బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, జూలై 21 (ఆంధ్రజ్యోతి): న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశించారు. ప్రతీ సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 38 మంది అర్జీదారులతో ఆయన నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

శ్రమైక జీవనం..



ఇన్నాళ్లు వరణుడి కరుణకోసం ఎదురు చూసిన రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఓవైపు వర్షం కురుస్తుండగా.. మరోవైపు మహిళా రైతులు వ్యవసాయ పనులు చేస్తూ బిజీగా మారారు. ఈ దృశ్యాలు నల్లగొండ మండల పరిధిలో కన్పించాయి.

ఫొటోలు: స్టాఫ్ ఫొటోగ్రాఫర్-నల్లగొండ

స్పిరిట్‌తో నకిలీ
మద్యం తయారీ

- రామాపురంలో పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు
- ఏపీ రాష్ట్రానికి తరలించేందుకు ప్రయత్నాలు

వివరాలు 6లో

అతి తక్కువ ఖర్చు, వ్యయంతో నకిలీ మద్యం తయారీకి ఉపయోగించే స్పిరిట్‌ను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయాలు పెరిగిన కొన్నాళ్లుగా స్పిరిట్ విషయాన్ని చాలామంది మరిచిపోయారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు స్పిరిట్‌తో నకిలీ మద్యాన్ని తయారు చేసి తరలించేందుకు సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం రామాపురంలో నిల్వ చేసిన స్పిరిట్‌ను పట్టుకున్నారు.

అర్హులందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలి

దేవరకొండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుండాల అంజయ్యయాదవ్, పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్‌లు సోమవారం వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని పేర్కొన్నారు. దేవరకొండలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మిర్యాలగూడ, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన గువ్వల అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. అంజయ్య మృతదేహంపై ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జలగం వెంకటయ్య, నక్క మట్టయ్య, ఆకిటి హనుమంతు, చెవుల నాగయ్య, చోల సైదులు, అచ్చాలు, లింగయ్య, వెంకన్న, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు గదుల్లో పల్లె పాలన

● గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సౌకర్యాల లేమి ● నూతన భవనాల నిర్మాణానికి కలగని మోక్షం

తిరుమలగిరి(సాగర్), జూలై 21(ఆంధ్రజ్యోతి): పరిపాలన సౌలభ్యంగా ఉండాలని కొత్త గ్రామపంచా యతీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికీ చాలా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలు లేవు. అరకొర సౌకర్యాల మధ్య ఇరుకుగదుల్లోనే పాలన కొనసాగుతోంది. 2019లో బీఆర్‌ఎస్ హయాంలో సుమా రు 500జనాభా ఉన్న ప్రతి తండా, గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారు. మండలంలో గతంలో ఉన్న 15గ్రామపంచాయతీలు ఉండగా, కొత్తగా 19 గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు. అప్పట్లో అద్దె ఇళ్లు, ఖాళీగా ఉన్న స్థానిక ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లోని ఇరుకైన గదుల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలు ఏర్పాటు చేశారు.


బట్టువెంకన్నబావితండాలోని స్కూల్ పాత వంట గదిలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ కార్యాలయం

వసతులు లేక..

గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఇతర పాలకమండలి పరిపా లన నిర్వహణ నిమిత్తం ఒక గది, సం బంధిత పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది కార్యనిర్వహణ చేసేందుకు అనుగుణంగా మరో గది, పాలకమండలి సమావేశాలు, ఇతర శిక్షణ కార్యక్రమాల నిర్వహణ కోసం విశాల సమావేశ మందిరం, కార్యాలయ సామాగ్రిని భద్రపరచడానికి స్టోర్‌రూమ్ తో పాటు స్త్రీ, పురుషులకు వేర్వేరుగా టాయ్‌లెట్లు, కనీస సౌకర్యాలుగా ఉండాలి. నూతనంగా ఏర్పాటైన వాటితో పాటు పలు పాత గ్రామపంచాయతీల్లో చాలాచోట్ల ఇలాంటి పరిస్థితి లేదు. ఎర్రచెరువుతండా, జాల్‌తండా, గోడుమడక, బట్టువెంకన్నబావితండా, నాయకుని తండా, కీచ్యాతండా, జువ్విచెట్టుతండా, తునికినూతల, సుంకిశాల, తిమ్మాయిపాలెం, తెట్టెకుంట తదితర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకే ఒక గదిలో గ్రామపంచాయతీ కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. సపావత్ తండా, గట్టుమీదితండా, సీత్లాతండా, ధన్‌సింగ్‌తండా, ఎల్లాపురంతండా, నాగార్జునపేటతండా తదితర గ్రామాల్లో అద్దె భవనంలో కార్యాలయాలు ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలోని


ఎర్రచెరువుతండాలో పాత స్కూల్‌లో గ్రామపంచాయతీ కార్యాలయం

గ్రామపంచాయతీని అరకొర వసతుల నడుమ ఒకేఒక చిన్న గదిలో కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నా నూతన భవనాన్ని నిర్మించడంలో నిర్లక్ష్యం ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. అల్వాల గ్రామంలోని భవనం పైభాగం పెచ్చులూడుతూ ప్రస్తుతం శిథి లావస్థకు చేరింది. బోయగూడెం, రాజవరం, చిలకాపురం, కొంపల్లి గ్రామా ల్లో కూడా పాత భవనాల్లోనే కొనసాగుతున్నాయి.

ఆరుబయటే సమావేశాలు, గ్రామసభలు



పరిపాలన సౌలభ్యం కోసం మండలంలో కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసినా సరైన వసతులు లేవు. కొత్త గ్రామపంచాయతీ భవనాలను నిర్మించలేదు. చిన్న గదుల నుంచే పాలన కొనసాగుతున్న పరిస్థితి ఉంది. గ్రామసభలు, పాలకమండలి సమావేశాలు, ఇతర సమావేశాలకు గదులకు సరిపోను స్థలంలేక ఆరుబయటే నిర్వహిస్తున్నారు.

● శంకర్‌నాయక్, నాగార్జునపేటతండా

హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి

మిర్యాలగూడ, జూలై 21(ఆంధ్రజ్యోతి): హక్కులు సాధించుకునేందుకు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ. సయీద్ అన్నారు. సోమవారం జరిగిన సంఘం అనుబంధ యూనియన్ మునిసిపల్ కాంప్లెక్స్ అడ్డా కారు, జీపుల డ్రైవర్ల యూనియన్ సమావేశంలో మాట్లాడారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. ఎనిమిది గంటల పని విధానం స్థానంలో పదిగంటల పనివిధానం అమలులోకి తెచ్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మహ్మద్ సయీద్, అధ్యక్షుడిగా షేక్ సయ్యద్, ఉపాధ్యక్షులుగా షఫీ, ప్రధాన కార్యదర్శిగా ఖయ్యూం, సహాయ కార్యదర్శిగా ముత్యాల శివ, కోశాధికారిగా బి. వినయ్, సభ్యులుగా ఎం. సురేష్, ఎండి. రియాజ్, బాలరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు ధీరావత్ లింగా నాయక్, ఎండీ. అస్థర్ అలీ, పట్టేటి వెంకన్న, గోపనాయక్, పాషా పాల్గొన్నారు.

సరస్వతీ దేవికి పూజలు


పూజల్లో పాల్గొన్న మహిళలు

చింతపల్లి, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఏకాదశి సందర్భంగా చింతపల్లిలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో మహిళలు పూజలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన, సహస్రనామావళి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వడి బియ్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదం, అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, కొమిరిశెట్టి వెంకటయ్య, పూరె కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వెంకటేశ్వరనగర్ రాజరాజేశ్వరి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. అమ్మవారు శాకాంబరదేవీగా దర్శనమిచ్చారు.

గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, జూలై 21(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసాచారి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 25న డివిజన్ కార్యాలయంలో ఎన్‌కేకే ఇండిపెండెంట్ నెంబర్, కన్స్యూమర్స్ రెడ్రా సెల్ ఫోరం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు గ్రీవెన్స్‌డే నిర్వహించనున్నట్లు తెలిపారు. కన్స్యూమర్స్ గ్రీవెన్స్ రెడ్రా సెల్ ఫోరం సభ్యులు రామాంజనాయక్, సీజీఎం ఫైనాన్స్ మెంబర్ వెంకట్ హాజరవుతారని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌డేకు హాజరయ్యే రైతులు, వాణిజ్య, గృహ, ఇతర విద్యుత్ వినియోగదారులు ఆధార్‌కార్డ్, కరెంట్ బిల్లుల రసీదు వెంట తీసుకుని రావాలని తెలిపారు.


విద్యార్థినులకు అండగా షీ టీమ్స్

మిర్యాలగూడ, జూలై21(ఆంధ్రజ్యోతి): ఆడపిల్లలు వేధింపులు ఎదురైతే షీటీంను ఆశ్రయించి రక్షణ పొందవచ్చునని షీటీం ఏఎస్‌ఐ ఎన్. ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఎంజేపీటీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఫిర్యాదు చేసేందుకు షీటీంను ఎలా సంప్రదించాలి, సైబర్ క్రైమ్స్, 100కు డయల్ చేయడం, సైబర్ సెక్యూరిటీ, సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ఉమెన్, ఎటాక్స్ చైల్డ్ మ్యారేజస్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీటీం సభ్యుడు రవిందర్, కళాశాల ప్రిన్సిపాల్ కె. ఉమాదేవి, సిబ్బంది పి.నాగలక్ష్మి, కె. శ్రావ్య, నాగమ్మ పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి ఇవ్వాలి

నిడమనూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్ష పదవి సామాజిక వర్గానికి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు కోరారు. ఈ మేరకు వారు నల్లగొండలో సోమవారం ఏఐసీసీ సభ్యుడు సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, సింగిల్ విండో మాజీ చైర్మన్ పసుపులేటి సైదయ్యనాయుడు, పున్నా కైలాస్ నేత మాట్లాడుతూ డీసీసీ అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చి న్యాయం చేయాలన్నారు.

డిండి ఎస్‌ఐగా బాలకృష్ణ బాధ్యతల స్వీకరణ



డిండి, జూలై 21(ఆంధ్రజ్యోతి): డిండి ఎస్‌ఐగా బాలకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాజు రాచకొండకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నల్లగొండలో వీఆర్‌లో ఉన్న బాలకృష్ణ ఇక్కడికి వచ్చారు.

కరాటే మాస్టర్‌కు ప్రతిభా అవార్డు



మిర్యాలగూడ టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ బండావత్ రామకృష్ణనాయక్ ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్నారు. సుమన్ ఇండియా బూడోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో దశాబ్దాల కాలంగా విద్యార్థులకు కరాటేలో ఉచిత శిక్షణ అంది స్తున్న రామకృష్ణ సేవలు గుర్తించిన వైఎంకే సంస్థ బెస్ట్ కరాటే మాస్టర్ అవా ర్డుకు ఎంపిక చేసింది. ఆదివారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సినీనటుడు, కరాటే మాస్టర్ భానుచందర్ నుంచి అవార్డు అందుకున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

వేములపల్లి, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కోటిరెడ్డి సహకారంతో మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి వర్గాల వారికి సీఎం సహాయ నిధి తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, గౌరు శ్రీనివాస్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, జానకి రాములు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే


వేములపల్లిలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి, జూలై 21(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాప్రభుత్వం 18 మాసాల్లో చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో చేపట్టిన 18నెలలు 18 పథకాలు 18 రోజులు అనే కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామాల్లో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా కార్యాచరణ రూపొందించిందన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి రానున్న స్థానిక ఎన్నికల్లో అధికార పక్షమే అధిక స్థానాలు పొందేలా కృషి చేయాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, పుట్టల వెంకటేశ్వర్లు, రేగట్టె రవీందర్‌రెడ్డి, పుట్టల శ్రీనివాస్, నాగవెల్లి మధు, చల్లబొట్ల శ్రీనివాస్‌రెడ్డి, బొంగర్ల వినోద్, దైద గిరి, పేరెల్లి నగేష్, కిరణ్‌రెడ్డి, జానకిరాములు, పాండు, కరుణాకర్, వెంకట్‌రెడ్డి, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతానందన్ మృతి సీపీఎంకు తీరనిలోటు


అచ్యుతానందన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జూలకంటి, తదితరులు

మిర్యాలగూడ, జూలై 21(ఆంధ్రజ్యోతి): సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వీఎస్. అచ్యుతానందన్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో అచ్యుతానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ అచ్యుతానంద కార్మిక నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి కేరళ ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఆయన హయాంలోనే కేరళలో అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన మరణం సీపీఎం, కేరళ నాయకత్వానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, సీఐటీయూ నాయకులు తిరుపతి రాంమూర్తి, పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, సత్యనారాయణ, గుణగంటి రామచంద్రు, కోడిరెక్క మల్లయ్య, పిల్లుట్ల సైదులు, కరీమున్నీసా, అరుణ, పల్లా బిక్షం నాగేష్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు లేనట్టేనా?

(5వ పేజీ తరువాయి)

నీటిని విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. నీటి విడుదల కారణంగా రిటైనింగ్ వాల్ మరమ్మతుల పనులు చేయడం కష్టమేనని అధికారులు భావిస్తున్నారు. రిటైనింగ్ వాల్ కూలిపోయిన చోట నీటి ఉధృతి కారణంగా కట్ట మరింత దెబ్బతినే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. మరమ్మతుల పనులు సకాలంలో చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తున్నారు. వారం రోజుల్లో మరమ్మతుల మొదలు పెడతామని నెల రోజుల క్రితమే ఎన్నెస్పీ అధికారులు ప్రకటించారు. కానీ టెండర్ పేరిట పనులు మొదలు పెట్టలేకపోయారు. ఈలోగా కాల్వలకు నీళ్లు రావడంతో పనులు ఎప్పుడు మొదలు పెట్టేది తెలియడం లేదు. ఒకవైపు కాల్వలకు నీటి విడుదలతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నా, మేజర్‌కు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేజర్ ద్వారా ఐదు మండలాల్లో 25వేల పైచిలుకు ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. కాల్వకు డిజైన్ డిశ్చార్జి మేరకు 410 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మేజర్ మొదట్లో రిటైనింగ్‌వాల్ కూలిపోవడంతో మరమ్మతుల కోసం మూడుసార్లు టెండర్లు పిలిచామని ఎన్నెస్పీ ఏఈ కంటిపూడి అశోక్ తెలిపారు. సకాలంలో ఖరారు కాకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. నీటి విడుదల కారణంగా మొదలు కాలేదన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి


కేక్ కట్ చేస్తున్న ఏఐసీసీ సెక్రటరీ సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

హాలియా, జూలై21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని ఏఐసీసీ సెక్రటరీ సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను హాలియాలో సోమవారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జాతీయ స్థాయిలో ఖర్గే కృషి చేస్తున్నారన్నారు. కార్యకర్తలంతా వారికి అండగా ఉంటూ వారి ఆదేశాల మేరకు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, కొండేటి మల్లయ్య, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గోపగాని మాదవి, కాకునూరి నారాయణగౌడ్, కుందూరు వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, భగవాన్‌నాయక్, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి


నల్లగొండ రోడ్‌లోని తడకమళ్ల రింగ్ వద్ద ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తడకమళ్ల బైపాస్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధితో పాటు రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అమృత్ నిధులు కేటాయించినా పాలకుల నిర్లక్ష్యంతో పనులు జరగడం లేదన్నారు. పట్టణాభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ప్రచారానికే పరిమితం కాకుండా పనులు చేపట్టాలన్నారు. తడకమళ్ల రింగ్ రోడ్డు, రాజీవ్ చౌక్‌లలో వాహనదారులకు అడ్డంకిగా మారిన అదనపు కట్టడాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి సాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంటు సైదులు, ఎడ్ల రమేష్, రేపాల పురుషోత్తంరెడ్డి, దొండపాటి వెంకటరెడ్డి, బంటు గిరి, బొట్టు సోములు, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, జానాభాయి, సీతారాంరెడ్డి, అశోక్‌రెడ్డి, రవిబాబు, రమణ పాల్గొన్నారు.

మోస్తరు వర్షం.. పంటలకు జీవం


దేవరకొండ పట్టణంలో కురుస్తున్న వర్షం

దేవరకొండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంతో పాటు మండలంలో సోమవారం మధ్యాహ్నం నుంచి ముసురుతో వర్షం కురిసింది. ఈ వర్షానికి పత్తి పంటకు మేలు జరగనుంది. నెల రోజులుగా పత్తి గింజలు నాటిన రైతులు వర్షాలు లేకపోవడంతో ఆందోళన చెందారు. పత్తి గింజలు మొలకెత్తే సమయానికి వర్షం కురు స్తుండడంతో ఊరట కలిగిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు వర్షం రావడంతో దేవరకొండ పట్టణంలో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముసురుతో కూడిన వర్షం రావడం వల్ల రైతులకు మేలు జరిగిందన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: మూడు రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షాలు మొలకలకు జీవం పోశాయి. ముందస్తుగా విత్తుకున్న చోట మొక్కలు వడలిపోయే దశలో చేరుకున్న తరుణంలో కురిసిన వర్షాలు మొక్కలకు ప్రాణం పోశాయి. దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తూ చేలలో కలుపు తీస్తూ.. ఎరువు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

చింతపల్లి: మండలంలో ముసురు కురుస్తుండడంతో పత్తి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలువేసి నెల గడిచినా వర్షాలు లేకపోవడంతో ఆందోళన చెందారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పత్తి గింజలు మొలకెత్తడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గాలి, వానతో ఆస్తి నష్టం

మిర్యాలగూడ టౌన్: పట్టణంలో అకస్మాత్తుగా వీచిన గాలి, వర్షంతో శ్రీవెంకటరమణ రైస్‌మిల్ వద్ద వరి పొట్టు, బూడిద నిల్వ చేసే షెడ్లు ధ్వంసమయ్యాయన్నారు. ఇరు షెడ్లపై కప్పులు, రేకులు ఎగిరిపోగా, గోడలు కూలిపోయాయి. రూ. 20 లక్షల వరకూ ఆస్తి నష్టం జరిగిందని నిర్వాహకుడు మాశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఎవరికీ ప్రమాదం జరగలేదన్నారు. మునిసిపల్, రెవెన్యూ, పోలీస్‌శాఖలకు సమాచారం ఇచ్చామని ఆయన తెలిపారు.


మిర్యాలగూడలో ఈదురు గాలులకు కూలిన రేకుల షెడ్డు

‘స్థానిక’ ఎన్నికల్లో సత్తా చాటాలి


దేవరకొండలో మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్

దేవరకొండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని ఏఐసీసీ కార్యదర్శి, జిల్లా ఇన్‌ఛార్జి సంపత్‌కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పాలనలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, సన్నబియ్యం, వరి ధాన్యం క్వింటాళ్లకు రూ.500 బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు అమలు చేసిందన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషి అమోఘమన్నారు. డిండి, ఎత్తిపోతల, ఎస్‌ఎల్‌బీసీ సొరంగంతో పాటు ప్రాజెక్టు నిర్మాణ పనులకు సీఎం అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలంపల్లి నరసింహ, ఎండి.సిరాజ్‌ఖాన్, నాయిని మాధవరెడ్డి, జానియాదవ్, డాక్టర్ వేణుధర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పున్న వెంకటేష్, దేవేందర్ నాయక్, వెంకటేశ్వర్‌రావు, హరికృష్ణ, కొర్రా రాంసింగ్‌నాయక్ పాల్గొన్నారు.

హాలియా: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఏఐసీసీ సెక్రటరీ సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. హాలియాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, కొండేటి మల్లయ్య, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, మాదవి, కాకునూరి నారాయణగౌడ్, గౌని రాజారమేష్‌యాదవ్, చంద్రశేఖర్, భగవాన్‌నాయక్, మజార్, పబ్బు యాదగిరి, సోమన్న, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, భానుచందర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఏఐసీసీ సెక్రటరీ డాక్టర్ సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అధ్వర్యంలో స్వాగతం పలికారు.